3772
164

శ్రీగురవేనమః.

బ్రహ్మజ్ఞానచంద్రోదయము

3792

అను

164

శత్రుంజయమహారాజుకథ.

ఇది

పోకల - శేషాచలమునాయనిగారి
పుత్రుండగు
పోకల-వేంకటనరసింహారావునాయనిచే

రచియింపఁబడి.

పోకల శేషాచల నాయడు

మద్రాసు.
హాన్ లాక్ ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రచురింపఁబడియె.

౧౧౦౦, కాపీలు.

1898

All Rights Reserved.

దీనివెల ౬ అణాలు.] [Price 6 As.

శ్రీగురవేనమః.

విషయసూచిక.

ప్రకటన.

1	సుజ్ఞానదీపమనుగురుగీత టీకాతాత్పర్యసహితము	1	4	0
2	శ్రీశివరామదీక్షితీయము-అచలగ్రంథం	1	0	0
3	శ్రీకృష్ణబోధామృతం 12 రాజులకథలు గ్లేజు	1	0	0
4	శ్రీకృష్ణబోధామృతం12రాజులకథలురఫ్ కాగితం	0	12	0
5	అరవభాషకృష్ణబోధామృతం12రాజులకథలు	0	12	0
6	శుద్ధనిర్గుణతత్వకందార్థదరువులు తాత్పర్యం	0	12	0
7	అష్టావక్రగీతాశాస్త్రము తాత్పర్యం	0	10	0
8	జనకసులభాసంవాదంప్రశ్నోత్తరరత్నమాల	0	8	0
9	జడభరతోపాఖ్యానం-వచనకావ్యం	0	8	0
10	ముక్తిప్రదాయిని గురుశిష్యసంవాదం	0	8	0
11	షట్చక్రవర్తుల, యింద్రజాలపుకథలు	0	8	0
12	వసిష్ఠజనకసంవాదము అతీతమార్గము	0	8	0
13	శ్రీకృష్ణోద్ధవసంవాదమనుపరమపదమార్గము	0	8	0
14	అరవభాష పరమపదమార్గము ...	0	6	0
15	ఉపనిషత్సార రత్నావళి... ...	0	8	0
16	శుకపంచవింశతియను 25 చిలుకచెప్పినకథలు	0	8	0
17	భక్తవిజయమను ౧౦ మహాపతివ్రతకథలు	0	6	0
18	అరవభాషభక్తవిజయము మహాపతివ్రతకథలు	0	6	0
19	సుజ్ఞానరత్నావళియను వేదాంతకీర్తనలు	0	6	0
20	శ్రీకృష్ణనృగమహారాజుసంవాదం శుద్ధనిరాలంబం	0	4	0
21	ఉషాపరిణయము శృంగారవచనకావ్యం	0	4	0
22	ఆంధ్రపంచీకరణం సాంఖ్యసూత్రం	0	2	0

ఈగ్రంథములును మఱికొన్నిగ్రంథములును వేదాంత విషయంబులై, రిజిస్టరుచేయఁబడి మద్రాసు నాటుపిళ్లారిగుడి వీధి కవాటసంఖ్య ౨౦గల మందిరంబునవిక్రయింపంబడును. రు౧౦లకుపైగాకొనెడువర్తకులకురు౧కమీషన్ యివ్వబడును. తక్కినవారికికమీషన్ యివ్వబడదు. వి. పి. గాఁబంపఁబడును.

పోకల-శేషాచలమునాయఁడు గ్రంథకర్త.



అచలగురుఁడు-పోకల శేషాచలమునాయఁడు.

శ్రీగురవేనమః.

బ్రహ్మజ్ఞాన చంద్రోదయంబను

శత్రుంజయ మహారాజు కథ.

ఉ॥ శ్రీగురుమూర్తినవ్యయునిఁజిన్మయునిర్గుణునంతరాత్ముని।
న్నాగమవేద్యుఁబూర్ణుభవనాశనకారకుముక్తిదాయకున్।
యోగసమాధితత్పరునిజ్యోతిమయాత్మునినిర్వికల్పునిన్।
రాగిలుభక్తినెక్కొననిరంతరమున్భజియింతునెమ్మదిన్॥

శ్రీమద్వేదాంతాచలనిత్యసత్య పరిపూర్ణాఖండ స్వరూపులును, ద్వయదోషరహితులునునగు పోకల శేషాచలమునాయనివారికిఁ బుత్రుండును, నంతేవాసియు, వేంకటనరసింహానామధేయుండును, నగు నేనాత్మారామబ్రహ్మంబు నిష్టదైవతంబుగాఁ దలంచి వ్యాసమహామునింబొగడి తద్విరచితభారతాంతర్గతశాంతిపర్వంబునఁ గర్ణుని వియోగంబునకై దుఃఖించు ధర్మజునకు దేవస్థానుండను మునీంద్రుఁడుహితోపదేశంబుఁ జేసెనను, నంశంబుఁగొని మత్ప్రీతిభావిశేషంబున నచ్చోనొక కథనుగల్పించి తత్త్వవిచారంబుపొందుపడ వచనఫక్కిని వ్రాయంబూనిన బ్రహ్మజ్ఞాన చంద్రోదయంబను శత్రుంజయమహారాజు చరిత్రంబునకుంగథా క్రమం బెట్టిదనిన.

శ్రీమదవనీకాంతకు మేఖలయనందనర్పుహస్తి

నాపురంబును బాలించెడు నజాతశత్రుండగు ధర్మ
రాజు నిజభుజదండదండిత వైరికులమండలుండగు
భీమసేనుండును, శరవిద్యాకుశలుండగు గాండీవియు,
నతులతేజోభిరాములగు కవలునుగొలువఁ బతివ్ర
తాశిరోమణియగు ద్రౌపదీదేవి తన్ను సేవింప, నం
తకుఁబూర్వము సోదరులసాహాయ్యంబునఁ జెకా
డినబంధుమిత్రులకు నుదకకర్మంబులాచరించి, శుచి
ర్భూతులగుపొంటె, ధృతరాష్ట్రవిదురసహితంబుగ
సకల కౌరవులును గంగాకూలంకష కూలంబున
కేతెంచి, యట పటకుటీరములు వేయించియుండ,
నచ్చటికి నారదకృష్ణద్వైపాయనకణ్వదేవస్థానాది
మహర్షులు శిష్యవర్గంబులతోడ ధర్మనందను సం
దర్శనార్థంబరుదేర, నాపాండవాగ్రజుండు వారిని స
మర్యాదంబుగ గారవించి, శ్రీకృష్ణసాత్యక్యాదియా
దవులతోడఁ బ్రియంబులువలుకుచుఁ, దనతల్లి చేఁగ
ర్ణుండగ్రజుండని విన్నసంగతి నుగ్గడించి దుఃఖించు
చుండ, నర్జునాదులు తద్దుఃఖోపశమనంబుసేసియు
విననొల్లక, రాజ్యసుఖంబు మిగుల తుచ్ఛంబని యెం
చి యడవులకుంబోవఁ సమకట్టిన నట్టియెడ దేవస్థా
ణుండను మునీంద్రుండు ధర్మజుంజూచి, కుంతీనం
దనా, తొల్లిముద్గలుండను మహాఋషి శత్రుంజ
యుండను మహారాజునకు బోధించిన బ్రహ్మజ్ఞాన
చంద్రోదయంబనునొకయితిహాసంబుగలదు, దానివి

నిపించెద సావధానచిత్తుండవై వినుమనియిట్లనియె.

శ్రీమించు నీభరతఖండంబునఁ గర్ణాటకంబనునొక్క దేశంబుగలదు. అందుఁగల సింగారపుఁ దోఁటల సొంపును, బంగరపుటుప్పరిగెలపొడవును, నింపగు కమ్మని వాసనలీను తెరువులసొబగును, ముత్తెపుమ్రుగ్గులసోయగంబును, బచ్చలతోరణంబుల బెడంగును, మిన్నంటియుండు పొన్మేడలచందంబును గొండాడ నేరికిం దరముగాదు. ఆదేశంబును సత్యజిన్మహారాజు ధర్మమును నాల్గుపాదములయందును నడిపించుచు, "రాజాప్రకృతిరంజనా" త్తనువాక్యంబు సార్థంబుగాఁ బౌరులను సంతోషపెట్టుచుఁ బెద్దలం బూజించుచు, దుష్టులశిక్షింపుచుఁ బ్రజలయెడఁ గరుణగలిగి పాలించుచుండెను. అతనిభార్యయగు చంద్రముఖియుఁదనభర్తయే తనపాలిటిదైవంబుగ నెంచి పాతివ్రత్య ధర్మంబూనియుండెను. ఇట్లుండ నొకనాఁడాకాంతాలలామతనభర్తంగాంచి, ప్రాణనాథా, మనరాజ్యంబు ధర్మదేవతకు నాలయంబు. మునిగణంబులకు నాటపట్టు. ఇందిరాశుభాంగికి నిలయంబు. మనమంత్రియు నాసత్యకీర్తియుంబోలెమిమ్ములను మీరాజ్యంబును గాపాడుచుండువాఁడు. ఆధర్మనీతి తనదన్వయంబుసార్థంబుగా ననేకధర్మంబులాచరించుచు, న్యాయశాస్త్రంబు ననుసరించుచుఁ గంటికిఱెప్పయై మెలఁగువాఁడు. మనకిన్నిసం

పదలుండియుఁ బుత్రసంపద లేదనుగొఱఁత యొక్క టియనాయంతరంగంబునఁ జింతనందించెదు. "అపుత్రస్యగతిర్నాస్తి" యనువాక్యముచేఁ బుత్రులు లేనివారికి స్వర్గాదిభోగంబులు లేవని దేవరవారు విన లేదా? పూర్వము షట్చక్రవర్తులును, షోడశమహారాజులును స్వర్గముం గోరియ కాదె రాజసూయాశ్వమేధాద్యధ్వరసంజాతంబులు పెక్కులొనర్చిరి. మఱియు దశరథమహారాజు పుత్రకాంక్షచేఁ బుత్రకామేష్టి నొనరించి, శ్రీరామచంద్రుఁడాది సుతులం బడసె. మీరును నాయాగంబుఁదలపెట్టి తత్ఫలంబునఁ బుత్రుంబడసినం బాగుండుననిన, నాతండు నట్లకాకయని బ్రహ్మజ్ఞానులగు భూసురులను మహామునులనురావించి వారికిఁ దనయభిప్రాయంబునెఱిఁగింప, వారిలోఁ గ్రతువను మహర్షి రాజుంజూచి, 'ధరణీశోత్తమా, నీకీవిచారమేల? నీభార్యగర్భంబున మహాయోగ సంపన్నుండును, జితేంద్రియుండును నగుపుత్రుండొక్కరుండుదయించును. నీవు పుత్రకామేష్టియాగం బొనరించునవసరం బేమియు లేద' నవుఁడు నారాజేంద్రుఁడు నాతనికి నమస్కరించి యందఱఁదమ నివాసంబులకుఁ బోవంబనిచి తాన నేక ధర్మంబులాచరించుచు, నిజగురుండగు భరద్వాజ మహాఋషివలన నెఱింగిన సాంఖ్యయోగంబును, దేహిదేహలక్షణంబులను నప్పటప్పటికిజ్ఞప్తి

కించెచ్చుకొనుచుఁ బెద్దలఁ బూజించుచునుండఁ గొద్ది
దినంబులకు నాచంద్రముఖికి గర్భంబునిలిచిన నా
నరేంద్రుఁడు సంతసించి, యారవమాసంబునఁ బుం
సవనంబును, నెనిమిదవ నెలను సీమంతంబును నొన
రించిన, నా కాంతనవమాసంబులు గర్భంబుధరించి,
పదియవ నెలయందునవమన్మథరూపుండగుకొమరు
నింబడసిన, నాభూకాంతుండుసంతసంబంది కోట్ల
కొలఁది ధనమును సత్పాత్రులకుఁ బంచిపెట్టి, గో
భూహిరణ్యాది దానంబులనేకంబులుగావించి, పది
యవ దివసంబునఁ బుణ్యాహవాచనంబు సేయించి,
జాతకర్మాదిక్రియలొనరించి, శత్రుంజయుండను నా
మకరణమహోత్సవమునుగావించి, యతిగారాబ
ముతోఁ బెంచుచు నైదవయేట విద్యాభ్యాసంబు
సేయింపం దలంచిన, నాచంద్రముఖి యాబిడ్డను
నిమిషకాలంబైనం బాయని దొడ్డమోహంబునఁ
బాఠశాలకుంబంప నొప్పకుండె. అట్టియెడ నాసత్య
జిన్మహారాజు తనప్రియభార్యంజూచి, ప్రాణనాయకీ,
శ్లోకం॥ హతుఃర్యాతినగోచరంకిమపిశంపుష్ణాతియ
త్సర్వదా। పృథిఃభ్యఃప్రతిపాద్యమానమనిశంప్రా
ప్నోతివృద్ధింపరామ్। కల్పాంతేష్వకినప్రయాతివిధ
నంవిద్యాఖ్యమంతర్ధనం। యేషాంతాన్ప్రతిమాన
ముజ్ఝితన పాఃక స్తేస్సహాస్పర్థతే॥ అని యున్నది
గనుక పశ్యతోహరులకుఁ జూడ శక్యముగానిది

యును, నెల్లప్పుడు సుఖమును గలుగఁజేయునది యును, మంచియశస్సును దెచ్చునదియును నొరులకిచ్చుటచే తనను పోలికఁదగ్గనిదియును, మావంటిరాజులు సయితము గౌరవింపఁదగినదియును నగు విద్య మిక్కిలియుత్కృష్టమైనది. అదిలేని యెడల "విద్యావిహీనఃపశుః" అనువాక్యమునుం బట్టి మనుజుఁడు పశుప్రాయుండగుచున్నాఁడు. కావున మనపుత్రునకు విద్యాభ్యాసముఁ జేయింపవలయుననిన, నాలతాంగియును సమ్మతించి మీయిష్టానుసారముగ నడిపింపుఁడని చెప్పిన, నారాజేంద్రుఁడు సమస్తనీతిశాస్త్ర కోవిదుండగు నారాయణశర్మయను విప్రోత్తమునింబిలిపించి, యోపండితోత్తమా, నాపుత్రుని విద్యావంతునిగాఁజేయుఁడని యొప్పగించెను. ఆనారాయణశర్మ ప్రభువునుంగాంచి, రాజేంద్రా, నేనస్త్రశస్త్రవిద్యలందక్కఁ దక్కినవాని నేర్పెదనని పలికి సెలవుపుచ్చుకొనిపోయెను. అంతనా భూపాలుఁడు ఖురళీశాల నొక్కటిఁగట్టించి యందుసకలశస్త్రంబుల నమర్చి వీరవర్మ యను క్షత్రియుని గురునిగా నిల్పి సామును, గరడీయును, ధనుర్విద్యయును గఱపించుచుండెను. ఆశ్శత్రుంజయుండు పదునాలుగువత్సరంబులలో నెల్లవిద్యలనేర్చి, బుద్ధికుశలతయును, జాకచక్యమునుగలవాఁడు గనుక, నొక్కనాఁడు నిజ

గురుండగు నారాయణశర్మకు నమస్కరించి, "గురువర్యా, నాకన్నివిద్యలంగఱపితిరి. ఇంకను నాకొక్క కోరికగలదు సెలవిచ్చినంజెప్పెద" ననిన, నాగురుండు "రాజకుమారా, భయపడక యడుగవలసినదానినడుగుము నాకుందెలిసినంతమట్టుకుం జెప్పెద" నావుఁడునాబాలరాజిట్లనియె. "స్వామీ! పురుషార్థంబులనేమి? అందుశ్రేష్ఠంబెద్ది? కరుణతోనాకెఱింగింపుఁ"డనిన, నాగురుం డానందరసభరితుండై యాశత్రుంజయునింజూచి, "నీప్రశ్నలు నాకు నానందజనకంబులైనవి నీవడిగినపురుషార్థంబులు ధర్మార్థకామ మోక్షంబులని నాలుగు విధములు. అందు మోక్షమనునది మహాజ్ఞాన పురుషులగు మునీంద్రులచేఁ దెలియఁదగ్గది. ధర్మార్థ కామంబులను త్రివర్గంబు నీకెఱింగించెద. శ్రద్ధానక్తుండవై విను" మనియిట్లనియె.

నారాయణశర్మ - శత్రుంజయున కెఱింగించిన ధర్మపద్ధతి.

రాజాత్మజా! ధర్మము సమస్తసంపదల నొడఁగూర్చును. ఇంద్రలోకసుఖంబుల ననుభవింపంజేయును. కీర్తియును బుణ్యంబును గలిగించును. అట్టి ధర్మస్వరూప మగు దానమునుజేయక పోవుటచేత దారిద్ర్యమును, దానిచేతఁబాపకార్యంబులఁ జేయుబుద్ధియును, దాన నరకంబునుగలుగును. "శ్లో॥ అని

త్యానిశరీరాణి విభవోనైవశాశ్వతః । నిత్యంసన్నిహితోమృత్యుః కర్తవ్యోధర్మసంగ్రహః" అని యున్నది గనుక నీశరీరంబును, సంపదలును నిత్యంబులుగావు, మృత్యుదేవతయు సమీపించి కాచి యున్నయది. కావున ధర్మంబునే యాశ్రయింపవలయు. పిపీలికాది జంతువర్గంబు సైతము తాము గడించిన యెరలోఁ గొంత తమజాతిజంతువులకు దానముసేయుచుండఁగా, వివేకవంతులగు మానవు లేలచేయరాదు? మఱియు నీధర్మంబు సత్పాత్రులగు బ్రహ్మజ్ఞాన తత్పరులైనవారికిం జేయుటచే దాత [illegible] విధంబులు. అందుఁ బశుయాగ వైశ్యదేవబలిహరణాది యాగంబు లిష్టంబులు-వాపీకూపతటాకదేవాలయాది నిర్మాణంబులు పూర్తంబులు. అనినవి నిరాజనందనుండా భూసురునకునమస్కరించి" గురువరా, ధర్మపద్ధతి చక్కఁగాఁదెలిసెను. ఇంకనర్థపద్ధతినెఱింగింపు" డనిన నతండిట్లనియె.

నారాయణశర్మ - శత్రుంజయమహారాజునకుం జెప్పిన- అర్థపద్ధతి.

అర్థమనఁగా ధనము. ఈధనము సర్వకార్యంబులకును మూలంబు " శ్లో॥ యస్యాస్తివిత్తంసనరఃకులీన । స్సపండిత స్సశ్రుతవాన్గుణజ్ఞః । సఏవవక్తాసచదర్శనీయ । స్సర్వేగుణాఃకాంచన మాశ్ర

పాలనశక్తియును; వైశ్యుండు కృషిగోరక్షణ వాణిజ్యంబులను; శూద్రుండు బ్రహ్మవిదులసేవయు నోర్పును, శిల్పంబులును, సత్యంబును, మనోనిగ్రహంబును, శుచిత్వంబును గలిగియుండవలెను. మఱియును జనులకపకారంబెన్నక, దీనులరక్షించుటయు, సత్యమువల్కుటయు, నతిథిసత్కారంబును, కరుణారసంబును గలవా రింద్రలోక సుఖంబులననుభవింతురనుటకు సందియంబులేదు. కఠినపుమాటలాడుటయు, నబద్ధములాడుటయు, నితరులద్రవ్యంబునపేక్షించుటయుఁ బరదారాగమనంబు సేయుట [illegible]

సుతః కాంతాచనాలింగతే । అర్థప్రార్థనశంకయా
నకురుతే సంతాప మాత్రంసుహృ । తస్మాదర్థము
పార్జయశృణు సఖేహ్యర్థేన సర్వేవశాః॥ అనుటచే,

ధనహీనుండగు వానిని దల్లి నిందించును. తండ్రి చూచి సంతసింపఁడు. సోదరులును జక్కఁగా మాటలాడరు. సేవకుఁడును గోపగించును. సుతుండును దన్నను సరించిరాఁడు. భార్యయును నాలింగనము చేయనొల్లదు. చెలికాఁడును ద్రవ్యంబడుగునను శంకచేఁ బలుకరించుకోఁడు. ధనముగలిగియున్ననందఱు వశులగుదురు. కావున నేవిధముచేతనైనను ధనము నార్జింపవలయును. ధనము సమస్తసంపదలనొడఁగూర్చును. రాజులు ధనముగలిగియుండుట

చేతనేగదా రాజసూయాశ్వమేధాదియాగంబులు పెక్కులుగావించి, యాత్మసంతుష్టినొనరించి, స్వర్గంబున సుఖానందులైరి. ధనము సత్పాత్రులకు నిచ్చుటచేతనేగదా మితిలేని యనుభవమును, సుఖానందమును, మోక్షమునకుఁద్రోవయును గలుగును. ధనములేనిదరిద్రునకు నేయత్నములును ఫలించవు. కావునఁ బరద్రవ్యాపేక్షనుంబొందక నరుఁడు ధర్మయుక్తముగ నుద్యోగవ్యాపారాది వృత్తుల వలన ధనమును సంపాదించి, తానుననుభవించి, సత్పాత్రులైన పుణ్యులకు నిచ్చుటకర్తవ్యంబు. తానిచ్చినది స్వల్పమైనను నొకటికిఁ గోటిగాను వృద్ధిఁబొంది, యదితనకు ననుభవనీయమైయుండునని పెద్దలువక్కాణిదురు. కావునధనమార్జింపవలెనని చెప్పిన నారాజపుత్రుఁడు పరమానందంబునుంబొంది, గురునకునమస్కరించి, "స్వామీ, అర్థపద్ధతినిఁజక్కఁగాగ్రహించితి. ఇఁకఁగామపద్ధతి యెట్టిదో యెఱింగింపుఁడనిన," నారాయణశర్మ యిట్లనియె.

నారాణశర్మ శత్రుంజయునకుంజెప్పిన కామపద్ధతి.

కామమనఁగా=కోరిక. అది లౌకికమనియును, మోక్షార్థంబనియును రెండువిధములు. అందు, సద్వస్తువుల ననుభవింప నపేక్షించుట, సమస్తసంపదలు రావలయుననికోరుట, మదనప్రేరితుండైన

యెడల, "శ్లోకం॥ మాలతీ శిరసిజృంభణం ముఖే చందనంవపుషికుంకుమావిలం । వక్షసిప్రియతమా మదాలసా స్వర్గ ఏష పరిశిష్టఆగమః॥ అనునట్లు కొప్పున జాజిపువ్వులదురిమి, యనురాగాదులు ముఖంబునందోప, వక్షంబున కుంకుమపువ్వుతోఁగూడిన గంధంబునలంది, మిక్కిలి ప్రియముగలయాలి నీలాలకంగూడినఁ గదా స్వర్గలోకసుఖంబులనుభవించినట్లుండు" ననికోరుట లౌకికకామంబనిచెప్పంబడును. ఈకామమనునది తక్కిన పురుషార్థంబులవలెఁగాక, ప్రత్యక్ష సుఖానుభవంబిచ్చునది. కాముకుఁడుగాని షండుఁడు సృష్టికివిరుద్ధుండుగాన, వానిజన్మంబు నిరర్థకంబంద్రు. మఱియు, "కామిగాక మోక్షకామిగాఁడు" అనులోకోక్తి ననుసరించి, కామాదులఁ జక్కఁగా ననుభవించి,పిమ్మట వానియందువిరక్తిఁజెంది మోక్షాపేక్షపరులై పెద్దలనుసేవించి వారిచే దత్త్వవిచారంబు నరయవలయును. తొల్లింటికవులు. "శ్లో॥ స్తనౌమాంస గ్రంధీకనకకలశావిత్యుపమితౌ। ముఖంశ్లేష్మాగారం తదపిచ శశాంకేనతులితమ్ । స్రవన్మూత్రక్లిన్నంకరివరశిరస్పర్ధిజఘనం । ముహుర్నింద్యంరూపంకవిజన విశేషైర్గురుకృతమ్॥" మాంసపిండంబులగు కుచంబులబంగరుకలశంబులనియుఁ, గఫాదులపుట్టినిల్లగుముఖంబును జంద్రబింబమనియు, మూత్ర

భాజనంబగు జఘనంబు మదజలాన్వితంబగు కుంభి కుంభంబులనియుఁ బెక్కువిధంబులఁ బిచ్చిపిచ్చిగా వర్ణించిరి. ఈకామాపేక్షచేతనే దేవేంద్రుండంతటి వాఁడు గౌతమముని సతియగు నహల్యంగోరి మే నెల్లయోనులగునట్లుగా శపింపంబడియె. రావణా సురుండును సీతాదేవింగోరిపోయి తుదకు శ్రీరామ చంద్రునిచేఁ బుత్రమిత్రసహితంబుగమృతుండయ్యె. కావున నెట్టివాఁడును కామంబును విశేషింపం జేసి దానియందే మునిఁగియుండరాదు. మఱియు "శ్లో॥ తుంగం వేశ్మ సుతాస్సతా మభిమతాస్సంఖ్యాతిగా స్సంపదః । కల్యాణీదయితావయశ్చ నవమిత్యజ్ఞాన మూఢో జనః । మత్వావిశ్వమనశ్వరంనివశతేసంసా రకారాగృహే । సంద్రుశ్యక్షణభంగురంతదఖిలం ధన్యస్తు సన్న్యస్యతి॥" అనుశ్లోకము ననుసరించి, మూఢుండగుజనుండు లోకంబును, లోకంబునంగల గృహారామంబులను, సతీసుతులను శాశ్వతంబని నమ్మి మాయలోఁజిక్కువడి జననమరణాదులంబొం దుచుండును. మతిమంతుఁడగువాఁడు. "జగన్మి థ్యాబ్రహ్మసత్య" మ్మనువాక్యముచొప్పున నీజగం బును, నీజగముతోసంబంధించిన సమస్తమును డబ్బరయనియెంచి, సద్గురుముఖంబున సాంఖ్యవిచా రణంబుఁ జేసి, దేహిదేహ లక్షణంబులనెఱింగి కా మంబునుఁ ద్రోసి మోక్షంబునొందును. కావున నిహ

సుఖంబులు మిగులతుచ్ఛంబులనియు నశాశ్వతంబులనియునుజెప్పిన, నారాజనందనుం డామహీసురు నవలోకించి, 'గురువరా, మీచేఁ జెప్పంబడినవర్గత్రయపద్ధతులను, వైరాగ్యధర్మంబును జక్కఁగాఁ దెలిసి కొంటిని. ఇకఁ మీఁదు మోక్షపద్ధతిననుసరించుట పరమధర్మం'బనిపలికి, యాగురునివలన సెలవు పొంది నిజగృహంబునకుంబోయెను.

అంతనారాజపుత్రుఁడు ధనుర్గురునివలనదివ్యాస్త్రప్రయోగములన్నియును గ్రహించి, "స్వామీ, గురువరా, నేర్చినవిద్యలను బ్రకటింపఁ జేయుటవలన గదా యిహలోకమందు ఖ్యాతియును, బరలోకంబున సుఖమునుగలుగును. నేనుయౌవనదశయందే, దేశాటనంబుచేసి, సర్వదేశపద్ధతులెఱింగి, సద్గురుకటాక్షంబున మోక్షమార్గంబరసివచ్చెదను; సెలవిం" డనిపలికిన, నాగురుఁడతని నాలింగనముచేసి ముద్దుపెట్టుకొని, "బిడ్డా, నాగురుఁడిచ్చిన జితారిమత్తనుపేరుగల యొకచంద్రహాసంబుగలదు. ఇది సర్వశత్రువుల నాశనమొనరించును. దీనినీవుగైకొని నిర్భయముగాసంచరించి ర"మ్మనిదీవించి యిచ్చెను. అతఁడు దాని గ్రహించి సాష్టాంగపడి నమస్కరించి దీవనలువడసి సెలవుపొంది తన మేడకుంబోయి, మోక్షాపేక్ష దట్టముగాబాధించుటంజేసి కంటికి నిదురపట్టక, "ప్రియమైన జననీజనకులారా, నేనుదే

శాటనంబుచేసి సద్గురునికృపకుఁబాత్రుండనై వచ్చెదను. మీరు నావిషయమైదుఃఖింపక ధైర్యంబవలంబించియుండుఁ" డని యొకపత్రికనువ్రాసి యందుంచి, ధనుర్బాణములనుధరియించి పంచకల్యాణి యను తన తురగమునెక్కి యుత్తరదిక్కునుంగూర్చిపోవుచుండెను.

ఇట సత్యజిన్మహారాజు పుత్రునింగానక యెటకేనిఁ బోయియుండుననని యచ్చటఁ జుట్టుప్రక్కల వెదకించియుంగానమి దుఃఖించుచు, శత్రుంజయుని శయనగృహంబునకుంబోయి యందొకమందసము పైనుంచియున్న చీటినింగని యందలిసంగతుల నరసి, తనపుత్రుఁడు భూసంచారము సేయబోయెనని యెంచి దురంతచింతాక్రాంతయగు తనకాంత నవలోకించి, 'చంద్రముఖీ, దుఃఖముడుగుము. మన పుత్రుండు భూసంచారంబునకై పోయి యుండువాఁడు. ఇదె యీవ్రాసినకమ్మనుజూడు' మనియిచ్చి యాకొమ్మనూరార్చి, వేగులవారింబంపి యాతని పోబడి నరయుచుండిరి.


అట శత్రుంజయుండు నిర్భయముగా దట్టములైన యడవులంజొచ్చిపోవుచు, దుష్టమృగముల దునుముచుఁ, దన్నుఁజంపనుంకించు మదపుటేనుంగులఁ బీనుంగులుసేయుచు, ఖడ్గంబుల ఖడ్గంబులంద్రుంచుచుఁ, గిటులంగీటడంచుచు, బెబ్బులులంబడ

ద్రోబ్బి కంఠంబుల ఛేదించుచు, నలయికఁ జెంది, వన్యఫలంబులభక్షించి తేఁట చల్లనినీరు ద్రావుచు, విహారంబులకై కొలఁకులలోదిగి కలువపూలఁగోయుచు, సెలయేళ్లప్రవాహములలోనీఁదుచు, నీప్రకారముపోవుచు, ననేకదినంబులకు నొకమునిపల్లెం గని మనంబున సంతసించి తనకుం గనుపించిన వటులచే ముద్గలుండనుముని మిక్కిలి తపస్సంపన్నుండును, మహాజ్ఞానియునని యెఱింగి, యామహానీయునిచెంత కరిగి యతనిపాదకమలంబులకు సాష్టాంగ దండప్రణామంబులాచరించి నిలువంబడిన, నా తాపసోత్తముండతని దీవించి యాదరించి, యాతనివృత్తాంతంబు వినంగోరిన, నారాజపుత్రుండిట్లనియె. "మునిసత్తమా, నేను కర్ణాటకంబు నేలు సత్యజిన్మహారాజుపుత్రుండను. నన్ను శత్రుంజయుండందురు. ధర్మార్థకామంబులనుత్రివర్గంబును, నాదు విద్యాగురుండగు నారాయణశర్మచే నెఱింగితి. ఇహలోకసుఖంబులు తుచ్ఛంబులని యెంచి, మోక్షాపేక్షుండనై మీబోటిపెద్దలదర్శింప నిటవచ్చితి. దీర్ఘవైరాగ్యంబును బూనినవాఁడను. నాయందుఁ గరుణించి మోక్షార్థంబుపదేశింపుఁడు." అనిన నా మునివరుండిట్లనియె. "రాజనందనా, నీప్రశ్న యమోఘంబు. ఇందుఁగల యనేకమునులు సహితము తన్మోక్షంబుకొఱకై తలక్రిందుగాఁదప మొనర్చువారును,

పంచాగ్ని మధ్యమమునం గూర్చుండి సమాధులు
సలుపువారును, వేసవిని బండఱాలపై నేకపాదంబు
ననిలిచి హస్తంబుల నూర్ధ్వముఖంబుగా మోడ్చి
యనేకదివ్యవర్షంబులు యోగముఁ జేయు వారును,
వర్షాకాలంబులఁ దటాకంబులఁ గుత్తుకబంటినిలిచి
తపస్సును జేయువారును, ప్రాణంబులను బిగియం
బట్టి నిక్కిముక్కుతుదం జూచువారునునై యున్న
వారు. నీవీకష్టంబుల కోర్వఁజాలవు. కావున నీవును
నీ తాతదండ్రులవలె ననేకవత్సరంబులు ప్రజాపాల
నంబు చేసి, రాజసూయాశ్వ మేధాద్యధ్వరంబుల
ననేకంబులనొనరించి స్వర్గలోకసుఖంబుల ననుభవిం
పుము. శాశ్వతసుఖానందంబగు మోక్షంబు నీవంటి
సుకుమారులకు నలవిగాదు. త్రివర్గంబు నెఱింగితి
నంటివి. ఆది దేవులగు నీతలిదండ్రుల దుఃఖభాజను
లం జేసి యీయడవులకువచ్చి నీవేమిసాధించుటకు?
నేఁ జెప్పునట్లు మఱలి నీ దేశంబునకుం బోయి, దారా
పుత్రాదులఁ బడసి, యనేకదినంబులు సుఖంబుల
ననుభవించి పిమ్మట విరక్తుండవై వచ్చిన మోక్షా
ర్థంబు సాధింపనగు." అనవుడు, నారాజనందనుండు
మిక్కిలి దైన్యముం బొంది, కన్నుల బాష్పంబులు
రుల నాఋషిశ్రేష్ఠునకు నమస్కరించి యాతనిపద
కంజంబులఁ దన నేత్రజలంబులం దుడిచి, 'మహాత్మా,
నే నెన్ని జన్మములెత్తి యెన్ని మాఱులు త్రివర్గంబుఁ

చెలిసియుంటినో తెలియదు. ఎందఱుతల్లిదండ్రులుం డిరో, యెఱుంగఁజాల. అన్నిఁటికి నుత్కృష్టంబగు నీమానవజన్మమెత్తి మోక్షంబునరయకున్న వాఁడు పుడుకకును గొఱగాఁడు. అట్టివానిని ద్విపాదపశు వందురు. మీరెన్ని చెప్పినను నేనువినువాఁడనుగా ను. నాతల్లిదండ్రులును, నారాజ్యమును, నాయను భవంబులు నుదబ్బరలనియెంచియున్న నామనంబె బ్బంగి దిరుగనోపు? మీరునన్నుఁ గరుణింపకున్న మీపాదంబులపై నాప్రాణంబులవిడిచి స్వర్గంబుఁ బ్రాపింతు'ననిన నాముద్గలమహర్షి యాతనింగని, 'రాజకుమారా, నీసుకుమారతనువునకు, నీయోగ మార్గంబులు కష్టసాధ్యంబులుగావని మున్దేచెప్పి యుంటినిగదా? నీవట్టికోరికనువిడిచి నేఁజెప్పఁబోవు మణి మంత్రౌషధవశీకరంబుల నాలకింపుము. వాని చేనీకు సర్వజనవశీకరంబును, భూమండలనాయిక త్వంబును గలుగు' ననిచెప్పిన, నాశత్రుంజయుండా మునీంద్రునకు నమస్కరించి, 'మహాత్మా, ఈలోకసు ఖంబులఁ దుచ్ఛంబులుగాభావించి, సర్వమును ద్య జించి, నిత్యపదార్థంబగు బ్రహ్మసాక్షాత్కారంబును గోరివచ్చిన నాకు మాయాసమన్వితంబు లగునీ మంత్రతంత్రంబులు నిష్ప్రయోజనంబులు. కావున నాకు జ్ఞానమార్గంబునేబోధించుఁ'డని పెక్కువిధం బులం బ్రార్థించిన, నామునీంద్రుండాతనినై రా

గ్ర్యంబునకు సంతసించి యాతని నాదరించి తత్త్వార్థంబులం దెలుపం దొడంగె.



ముద్గలమహాఋషి, శత్రుంజయమహారాజునకుం బోధించిన యోగపద్ధతి.

రాజాత్మజా, తొల్లి నీవిద్యాగురునిచే బడసిన ధర్మార్థకామంబులు లౌకికార్థంబులు. ధర్మమనఁ

గావేదోక్తపువిధి. అనఁగా వేదస్వరూపుండగు నాత్మునియొక్క స్వరూప విచారణ. ఈధర్మంబు మానవసామాన్యలబ్ధంబుగాదు మోక్షాపేక్షుండగు మానవుండు బ్రహ్మసాక్షాత్కారమును బొందిం చెడు సద్గురూత్తముని యాజ్ఞనుల్లంఘింపక, యెల్ల ప్పుడు నతని సతీసుతులను, పశుధాన్యములనులో నగు వానిరక్షించుటయనెడు స్థానశుశ్రూషయు, గురువునకునభ్యంగన స్నానాదులఁ జేయించుటయ నెడు నంగశుశ్రూషయు, గురుఁడే తల్లిదండ్రులు చుట్టము దైవము రక్షకుండని తలంచుటయనెడు భావశుశ్రూషయు, గురువుతనమనంబునఁ దలఁచిన పదార్థముల నడుగకమునుపే తృప్తిగఁ దెచ్చియిచ్చు టయనెడి నాత్మశుశ్రూషయు, ననునీచతుర్విధశు శ్రూషలఁ దృప్తునిం జేయుట శిష్యునకుఁ బరమధ ర్మంబు. మఱియు. "శ్లో॥ గురుపాదోదకంపీత్వా।గు రోరుచ్ఛిష్టభోజనం।గురుమూర్తేసదాధ్యానం । గు రుమంత్రంసదాజపేత్" అను శ్లోకము ననుసరించి గురువుయొక్కపాదతీర్థమునుపానముచేయవలయు, గురువుయొక్క యెంగిలిం గుడువవలయు, సద్గు రువునే యెల్లప్పుడు ధ్యానించవలయు, సర్వదాగు రుమంత్రము నేమరక జపింపవలయు. ఇది యన్నిం టికన్న నుత్కృష్టంబగు ధర్మంబు. ఇట్టిధర్మంబు నాచరింపకున్న, సద్గురునిచే నెన్నియుపదేశంబులఁ

బడసియు నవినిరర్థకంబులు. అర్థము,అనగా=ధనము. ఇది రెండువిధములు. అందు శరీరకష్టంబున గడించిన ద్రవ్యంబు లౌకికంబగు. సద్గురుమూర్తివలనంబడసి జ్ఞానరత్నంబను ధనంబు పారమార్థికంబగు. ఈరెంటిని నపహరించుటకుఁ జోరులుగలరు. అందుఁదానుగడించిన లౌకికధనంబు గురువునకొసంగకను, సత్పాత్రులకు దానముచేయకుండినను, శత్రురాజచోరులచే నపహృతంబగును. గురుప్రసాదంబునంగలిగిన జ్ఞానధనంబు. "శ్లో॥ కామక్రోధశ్చ లోభశ్చ । దేహేతిష్ఠంతితస్కరా । జ్ఞానరత్నాపహారార్థం। తస్మాజ్జాగ్రతజాగ్రతః॥" అనుశ్లోకంబునను సరించి, కామ,క్రోధ,లోభ, మోహ,మద, మాత్సర్యంబులనునార్గురంతశ్శత్రువులచేనపహృతఁబగును కావునగురుదత్తంబగు జ్ఞానమే మానవునకు గొప్పధనంబు.అట్టిధనంబునుగొప్పఁగాఁగాపాడుకొనుచు లౌకికధనంబుచేగురునింబరితృప్తునింజేయవలయును

కామమనఁగా=కోరిక.అదిలౌకికంబనియు,మోక్షార్థంబనియురెండువిధంబులు: అందుసమస్తములగు నిహలోకసుఖంబుల ననుభవింపంగోరుటలౌకికంబు. సర్వాంతర్యామియగుపరబ్రహ్మంబునుదర్శింపంగోరుట పారమార్థికంబు. మఱియు లౌకికకాముకులందఱు నవరూపయౌవన సుందరకాంతలంగోరి రతిసుఖంబుల ననుభవింతురు. పారమార్థిక

కామకులందఱు, నాధారాది షట్చక్రభూషితయు, సుజ్ఞానచంద్రముఖియు, రాంబీజసింహాసనాసీనయు, త్రివేణీసంగమ స్థానభూతయు నగుముక్తి కాంతం గోరి యుపరతియను బ్రహ్మానందసుఖంబుల నుభవింతురు మానవుఁడు లౌకికకామంబు తుచ్ఛంబని యెంచి, మోక్షార్థంబునే యరయవలయు.

రాజపుత్రా, నీదృఢచిత్తవైరాగ్యంబును, నీబుద్ధికుశలతయును నరయుటకై నేనిన్నాదరింపనైతి. నీవురాజసామాన్యుఁడవుగావు తొలిజన్మంబులననేక పెద్దలయాశీర్వాదంబులం బడసి యభ్యాసయోగంబులం జక్కఁగానెఱింగినవాఁడవు, కాన మున్ముందు యమ, నియమాద్యష్టాంగలక్షణంబుల బోధించెదవినుమని చెప్ప నుపక్రమించెనని నవినిధర్మనందనుండు దేవస్థానమునీంద్రునకు నమస్కరించి, 'పుణ్యాత్మా, యావలనాముద్గల మునీంద్రుండుశత్రుంజయమహారాజునకుం బోధించిన తత్వవిచారంబుం దెలుపు' మనిన నతండిట్లనియె.

గద్య॥ ఇది శ్రీమద్రమారమణచరణ సేవాముదితచారిత్రుండును, సుధాకరవంశపయఃపారావార రాకాసుధాకరుండును, ఆత్రేయగోత్రపవిత్ర ఆదివెలమకుల ప్రసూనుండును, అచల గురుండునునగు, పొకల శేషాచలమునాయనివారి పుత్రుండును బుధసేవ్యుండునునగు, పొకల వేంకటనరసింహారావునాయనిచే రచియింపంబడిన బ్రహ్మజ్ఞాన చంద్రోదయంబను శత్రుంజయ మహారాజు చరిత్రయందలి ప్రథమాధ్యాయము.

ద్వితీయాధ్యాయప్రారంభము.

శ్రీమన్నిగమాంతవేద్యుండగు దేవస్థానమునీంద్రుండు ధర్మపుత్రునింజూచి, కుంతీనందనా, అట్లు ముద్గలుండు ధర్మార్థకామంబుల యంతరార్థంబులం దెలిపి, భక్తిలక్షణంబుఁ జెప్పంబూని యాశత్రుం జయున కిట్లనియె.

భక్తిలక్షణము.

రాజాత్మజా, నీకు సకలయోగ విషయంబులం దెలుపుటకు మునుపు, భక్తియు ననన్యచింతయు గలుగవలయు. ఈభక్తిమార్గము శ్రవణము, సంకీర్తనము, స్మరణము, పాదసేవ, అర్చనము, వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనమని తొమ్మిదివిధంబులు. అందు సద్గురునివలన సకలాగమ ధర్మంబులువినుట శ్రవణమనంబడు; సద్గురుస్వామి కంటెను నన్యమొకటియులేదనియు,నతఁడే కేవలాత్ముండనియుఁ దలంచి యాతనిం బొగడుచుండుట సంకీర్తనంబనంబడు;సద్గురుస్వామిచే నుపదేశింపం బడినగురుమంత్రమును సదా మరువక జపించుచుండుట స్మరణమనంబడు; సద్గురుమూర్తియొక్క పాదపద్మంబుల సదాకొలుచుచుండుట పాదసేవయనంబడు. శ్రీగురుస్వామి యధివసించుచోట్లు, నలికిముగ్గుపెట్టుటయు. సుగంధంబులమేనంబూయుటయు,

సక్షతలఁ బూజించుటయు, కుసుమములసమర్పించు టయు, ధూపదీపోపహారతాంబూలంబులఁ దృప్తిసేఁ గాఁ జేయుటయునను నీయెనిమిది విధంబులగు పూ జలచే సద్గురుమూర్తికి సంతోషమును బుట్టించుట యర్చనయనంబడు; ప్రతిదినంబును త్రికాలంబుల సాష్టాంగదండప్రణామంబులఁ ద్రికరణశుద్ధిగాఁ బదం బులకు జ్ఞానేంద్రియంబులు సోకునట్లు సాగిలపడి మ్రొక్కుటవందనంబనంబడు; శ్రీగురుమూర్తియా జ్ఞననుసరించి కింకరునిపగిది వర్తించుట దాస్యమ నంబడు; నిజగురుమూర్తియెడల ప్రియభావయుం డై స్నేహభావంబున మెలంగుట సఖ్యమనంబడు; పరమాత్మ స్వరూపుండగు సద్గురుమూర్తికి, నిడా పింగళనాడుల సంచరించు నాత్మస్వరూపునిం గలిసి, సోహంభావనాసక్తచిత్తుఁడై, సుషుమ్నానాళవ్యాప కుండై, ప్రాణవాయువుల నర్పించుట యాత్మనివే దనంబనంబడు. మఱియు నీభక్తిమార్గంబు, బాహ్య ము, అనన్యము, ఏకాంతము, అనిమూఁడువిధం బులు. అందు సద్గురుమూర్తియొక్క సాకారస్వ రూపంబునకు నర్చనవందనాది పూజలొనరించుట పరోక్షజ్ఞానంబగు బాహ్యభక్తియనంబడు; సద్గు రుస్వరూపంబగు పరబ్రహ్మంబునకన్న వేరొండు లే దని ప్రాణవాయువుల సద్గురువునకు నర్పించుట యపరోక్ష జ్ఞానంబగు ననన్యభక్తి యనంబడు;

స్వప్నావస్థారూపంబులొక్కటియేయని నిశ్చయ జ్ఞానంబుగలిగి శాశ్వతసుఖానందుండగుట యేకాంతభక్తియనంబడు. అని చెప్పిన విని శత్రుంజయుండు సద్గురువునకు నమస్కరించి, మహాత్మా, మీచే బోధితంబగు నీభక్తిమార్గంబుసమగ్రంబుగ నెఱింగితి. అష్టాంగలక్షణంబుల తెఱంగెఱింగింపు మని వేడిన, నామునీంద్రుండిట్లనియె.

అష్టాంగములలక్షణము.

రాజాత్మజా! యోగాభ్యాసంబునకుఁ బూర్వమును, యోగాభ్యాసానంతరమును నభ్యసింపందగిన విధులు ఎనిమిదిగలవు, వానినేయష్టాంగంబులనంబడు. అందు యమ, నియమాసన ప్రాణాయామంబులు పూర్వాంగంబులు. ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులుత్తరాంగంబులు. ఇంకనొక్కొక్కదానివివరించెద శ్రద్ధాసక్తుండవై వినుము.

యమలక్షణము.

యమమనఁగా=శరీరసాధనము. ఇది సత్యము, దయ, క్షమ, ధృతి, మితాహారము, ఆర్జవము, బ్రహ్మచర్యము, ఆస్తేయము, అహింస, శౌచమని పది విధంబులు. అందుఁ జూచినది జూచినట్లును, విన్నది విన్నట్లును, నున్నది యున్నట్లును దప్పక చెప్పుటయు, మాన, ప్రాణ, చిత్తభంగంబుల సమయంబులఁగల్లలాడకుటయు నొకరిమేలుకోఱకు బొంకుట

యము, సత్యమనంబడు. ధర్మార్థనాశనంబులును, హితబాంధవజనక్షయంబులును, దారిద్ర్యపద భ్రంశావమానంబులును, ధిక్కారవ్యాధిశోకంబులును జూచుటచేతనైనను, వినుట చేతనైనను, ననుభవించుటచేతనైనను గలుగు కరుణారసంబు దయయనంబడు. క్షమయనఁగా శాంతము. ఇదియాత్మానాత్మవివేకము; ఇహాముత్రార్థఫలభోగవిరాగము, శమాది షట్కసంపత్తి, ముముక్షుత్వము; అని నాల్గువిధంబులు. అందు ఆత్మలక్షణమిట్టిది, అనాత్మయగు దేహలక్షణమిట్టిది, పరబ్రహ్మ లక్షణమిట్టిది, ప్రపంచలక్షణమిట్టిదని విచారించుటయాత్మానాత్మవివేకంబనంబడు. ఇహలోక సుఖంబులును, స్వర్గలోకసుఖంబులును, తుచ్ఛంబులు, ననిత్యంబులని యెంచి, వానియందలి యాశవిడుట, ఇహాముత్రార్థఫల భోగవిరాగంబనంబడు; అంతరింద్రియ బాహ్యేంద్రియ నిగ్రహంబు గలిగి, కామక్రోధాదులనెడు నరిషడ్వర్గంబులకు దగులువడక, శమదమాదులుగలిగి వర్తించుటయే శమాదిషట్కము సంపత్తియనంబడు; ఆత్మయే బ్రహ్మమనియు, ఆత్మకన్యమైన వస్తువు వేఱొకటిలేదనియు, నామరూపముల తోఁగూడిన ప్రపంచంబు దబ్బరయనియు, కాలత్రయావస్థాత్రయంబుల నశించనిపరబ్రహ్మమే సత్యమనియు నెంచి, నిరతిశయానందమును బొం

దుట ముముక్షుత్వమనంబడు. గురుభక్తియను పెను గొడ్డలిచే నింద్రియ సంసారమును భేదించుట యందుగలిగిన ధైర్యంబు ధృతియనంబడు. ఎక్కు-వముగాక కొంచెము తక్కు-వగా భుజించుటే మితాహారంబని చెప్పంబడు. కపటముగాని చక్క-నైన రాజయోగంబనుష్ఠించుట, ఆర్జవమనంబడు, పరకాంతాసోదరుండై నిజకాంతను పుత్రేచ్ఛంజేసి, ఋతుకాలంబులంగలిసి తనివినొందుట బ్రహ్మచర్య యనంబడు. తన కెంతటి కష్టకాలము సంభవించి నను, పరులసొమ్ము నపహరించుటకు మనంబునం దలంపక, యపహరింపుమనినోటం జెప్పక, తానును జేతముట్టకయుండుట అస్తేయంబనంబడు. పిపీలిక మొదలు బ్రహ్మపర్యంతముగాగల, సమస్త ప్రాణికోటి యెడదయగలిగి, మనోవాక్కా-యం బుల హింసచేయకుండుటయు, విధ్యుక్తంబులగు యాగములయందు దేవప్రీతిగాఁ బశువులదోరిం చుటయు అహింసయనంబడు, జలములచేతను, సుగంధాది లేపనములచేతను, శరీరంబుశుద్ధిపఱ చుట బాహ్యశౌచంబనియు, కామక్రోధాది దుర్గు ణంబులనడంచి, యాణవ, కార్మిక, మాయిక, మా యేయ, తిరోధానంబులను పంచవిధ మలంబుల తోడ మానసంబు నిర్మలంబుగావించుట యంత శ్శౌచంబనంబడు.

నియమలక్షణము.

నియమమనఁగా—శరీర ప్రత్యగ్వస్తువుల యొక నిత్యాచరణక్రియ. ఈనియమము, తపము, సంతోషము, ఆస్తికత్వము, దానము, భగవదర్చన, వేదాంతశ్రవణము, లజ్జ, మతి, జపము, వ్రతము, అని పదివిధంబులు. తపమనఁగా—పుణ్యకర్మాచరణము. ఇది కాయసంబంధము, వాక్సంబంధము, మనస్సంబంధములని మూఁడువిధంబులు. అందుఁ బెద్దలఁబూజించుట, బాహ్యపరిశుద్ధి, యడకువ, బ్రహ్మచర్యము, అహింసయును గలిగియుండుట కాయసంబంధంబైన తపంబనాఁబడు; ఇతరులనొప్పించక సరసంబుగ సత్యవచనంబులాడుటయు, వేదంబుల పఠించుటయునను నవి వాక్సంబంధంబైన తపంబనంబడు; మనోనిగ్రహము, వైరాగ్యము, మనశ్శుద్ధిగలిగియుండుటయునునవి మనస్సంబంధంబైన తపంబనంబడును. శుభాశుభ కార్యంబుల తద్దానుకూల్యకాలంబుల నిర్వర్తింపుచు, దురాశను బొందక, తనకు లభించినమట్టుకుఁ దృప్తినొందియుండుట సంతోషమనంబడు. భగవంతుఁడొకఁడున్నాఁడనినమ్మి, వానియెడ భయభక్తిశ్రద్ధలుగలిగియుండుట యాస్తికత్వంబనంబడు. దానమనఁగా—ఈవి; ఇదితనకుఁ గల్గుద్రవ్యంబునఁగొంతయొసంగుట తానుబొందినధనమున కానుకూల్యంబుగనడుచుట, అపూర్వవస్తువు

లనొసంగుట, ధనమిచ్చి వానిం బోషించుట, యొకని యప్పు తీర్చుట యని నైదువిధంబులు. భగవంతుని యెనిమిది విధంబులచే నర్చించుట భగవదర్చన యనంబడు. సద్గురుమూర్తి వలన సకల తత్త్వార్థంబుల వినుట వేదాంతశ్రవణమనంబడు. అద్వైతావలంబనము చేయక, మతాంతరంబులందగిలి బ్రహ్మజ్ఞానతత్పరులగు నార్యులచే, దూరీకృతుండగుటం జేసి యవమానంబునొందుట లజ్జయనంబడు. శాస్త్రచింతనాదులచేఁ గలుగు సత్యనిర్ణయజ్ఞానము మతి యనంబడు. వేదార్థంబును, బ్రణవస్వరూపంబును నగు గాయత్రీమంత్రాక్షర ద్వయంబును స్మరించుటే జపమనంబడు. సద్గురునాజ్ఞననుసరించి, తాను జ్ఞాన స్వరూపుండగు నంతవరకు, యోగమార్గంబులఁ జక్కఁగా ననుభవించుటే వ్రతంబనంబడు.

ఆసనముల లక్షణములు.

ఆసనమనఁగా సమాధుల సలుపుటకుఁ గూర్చుండు విధము. ఇది స్వస్తికాద్యనేక విధంబులఁ జెప్పంబడుచుండు. అందు జంఘలకును, తొడలకును నడుమఁ బాదంబులం జొనిపి, దేహమును జక్కఁగా నిక్కించి కూర్చుండుట స్వస్తికాసనంబనంబడు. వామపాదగుల్ఫంబును కుడిపిఱ్ఱప్రక్కఁగాను, కుడికాలిమడమను, వామపృష్ఠపార్శ్వంబునను గదియించి, రెండవ కాలిపై మఱియొకటిం జేర్చి చక్కనిక్కఁగా

ర్చుండిన, గోముఖాసనంబనంబడు. వామాంకంబున కుడిపాదంబును, దక్షిణాంకంబుపై నెడమ పాదంబునునునిచి, దక్షిణపాదాంగుష్ఠంబును దక్షిణకరంబునను, వామపాదాంగుష్ఠంబును వామకరంబునను బట్టి, చుబుకంబును హృదయంబునం జేర్చి కూర్చుండుట పద్మాసనంబనంబడు. రెండుతొడలపై రెండు పాదములను జేర్చి, శరీరమునువక్రంబుగానిలిపి కూర్చుండిన, వీరాసనంబనంబడు. ఇంక ననేకవిధంబులగు నాసనంబులునుగలవు. అవియన్నియును రాజయోగంబునకు నిరర్థకంబులు.

ప్రాణాయామలక్షణము.

ప్రాణాయామంబనఁగా=నాసికారంధ్రంబుల సంచరించెడు వాయువును మంత్రపూర్వకంబుగా నిరోధించుట. ఇది ప్రాకృతము, వైకృతము, కుంభకంబని మూడువిధంబులు. అందు రేచకపూరక స్వరూపంబగు నజపాగాయత్రీమంత్రంబును బ్రతిదినంబును నిరువదియొక్క వేలయాఱునూరు జపించుచు నాధారాది షట్చక్రస్థానాధిపతులకు నియమంబు చొప్పున సమర్పించుటే ప్రాకృత ప్రాణాయామంబనంబడు. రేచకపూరక కుంభకంబులచేత, హంసయొక్క యూర్ధ్వాధస్సంచారంబుల నేకంబుచేసి, ప్రాణాపానంబుల నొకటిగాఁజేర్చుట వైకృతప్రాణాయామంబనంబడు. వామగుల్ఫంబున గుదస్థాన

మును బంధించుటయనెడు మూలబంధముచేతను, దక్షిణగుల్ఫంబున నాభినిగప్పుటయనెడు నుడ్యాణబంధముచేతను,హృదయంబునచుబుకంబును గదియించుటయనెడు జాలంధరబంధముచేతను, హంసనంచారస్రోవల నడ్డగించి కేవలకుంభకంబున నిలుచుట కుంభక ప్రాణాయామంబనంబడు. వీనినే యోగపూర్వాంగంబులనంబడు. అనిన నారాజపుత్రుండు సంతసించి, మహాత్మా, యోగపూర్వాంగంబులందెలిసితి. ఇంక నుత్తరాంగంబుల నెలవిండనిన, నామునీంద్రుండిట్లనియె.

ప్రత్యాహారలక్షణము.

ప్రత్యాహారమనఁగా—విషయంబులవలననింద్రియంబులమరలించుట;అనఁగా సుశబ్దాపశబ్దములవినుటయు, శీతోష్ణముల స్పర్శముచేఁదెలిసికొనుటయు, వర్ణపరిమాణంబగు వివిధరూపంబులఁజూచుటయు, షడ్రసంబులరసనేంద్రియము ద్వారా నెఱుఁగుటయు, సుగంధదుర్గంధాదుల ఘ్రాణేంద్రియముద్వారామూర్కొ—నుటయు,మంచిసెబ్బలనోటితోఁబల్కు—టయు, దానధర్మంబులఁ జేతులతోఁజేయుటయుఁ బుచ్చుకొనుటయు, పాదములతోగమనాదులుచేయుటయు, గుహ్యేంద్రియంబుతోసురతానందంబులఁజెందుటయు, మల విసర్జనాదులు పాయురింద్రియముతోఁజేయుటయు, మనంబునసం

శయించుటయు, బుద్ధిచేనిశ్చయించుటయు, జిత్తం బున సంకల్పంబునొందుటయు, అహంకారముచే దానినభిమానమును బొందుటయునను, నీచతుర్ద శేంద్రియంబుల వానివాని వ్యాపారంబులతోడ మరలించుట ప్రత్యాహారంబనంబడు.

ధ్యానలక్షణము.

ధ్యానమనఁగా=చాంచల్యములేక భగవంతుని మనంబునందలంచుట. ఇది సగుణము, నిర్గుణమని రెండువిధంబులు. అందుఁద్రిగుణంబులకు నామరూ పములనుగల్పించి ధ్యానించుట సగుణధ్యానంబనం బడు; పరమహంసుని నూర్ధ్వముఖంబుగానడిపి ప్రణవాక్షరద్వయమును జిత్తమున్గంజేర్చి తదేకని ష్ఠాపరుండై స్మరించుట నిర్గుణధ్యానంబనంబడు.

ధారణాలక్షణము.

ధారణయనఁగా=భగవంతునిదప్ప మఱియొక టియునెఱుంగక యెల్లప్పుడు వానియందేమనస్సుని లుపుట.అనఁగా, షట్చక్రంబులయందుహంసతిరుగు నప్పు డాయాచక్రాధిపతులగు గణపత్యాద్యధిదే తలకు తన్నియామ సంఖ్యనుమనంబున నిలుపుట,

సమాధిలక్షణము.

సమాధియనఁగా=మనోలయము. ఇది సవికల్ప మనియు, నిర్వికల్పమనియు రెండువిధంబులు. వివి క్తప్రదేశంబుల కృష్ణాజినంబుపై కూర్చుండి, నియ

మంబుబూని ప్రణవేతరంబులగు పంచాక్షరి, య ష్టాక్షరి మొదలగు మంత్రములనుజపించుట సవికల్ప సమాధియనంబడు; దేశకాల నియమంబులులేక, సర్వకాల సర్వావస్థలయందును జిత్తమును బ్రణవ స్వరూపుండగు హంసునితో లియ్యపఱచుట నిర్వికల్పసమాధియనంబడు. ఈపైఁజెప్పంబడిన నాల్గింటిని యుత్తరాంగంబులని చెప్పంబడును. అనినవిని శత్రుంజయుండు ప్రముదితాత్ముండై సద్గురునింగని, మహాత్మా, అష్టాంగలక్షణంబులఁ జక్కగానెఱింగితి, నింక చతుర్విధయోగంబుల వివరింపుఁడనిన నామునివరుండిట్లనియె.

రాజపుత్రా! మంత్రయోగమనియును, లయయోగమనియును, హఠయోగమనియును, రాజయోగంబనియునుయోగంబులునాలుగువిధఁబులు. అందు షణ్మతంబులయందును, నిష్ఠదేవతా ప్రార్థనాదులయందును, యాగాదులయందును, షోడశకర్మములయందునువేదోక్తనియమంబులయందును గల సప్తకోటి మహామంత్రములను, పూజా, జప, నియమాదులచేత, జపించుట, పూజించుట, లోనగునవి మంత్రయోగంబనంబడు. మనస్సు బిందువునందును, బ్రాణంబును కళయందును, మనోప్రాణంబులనాదమందును లియ్యపఱచి, చిత్కళాదుల దర్శించుచుఁ గొందఱును, మఱికొందఱు షట్చక్రం

బుల హంసునినిలుపుచు, మనంబు లయింపం జేయు చుందురు. మఱికొందఱు. జిహ్వాంతరజిహ్వాలనేకము చేసి, మారుతమును బిగియంబట్టి, హంసునినాజ్ఞా చక్రమందేనిలుపుచుందురు. మఱికొందఱునిజశరీరం బున హంసనులయింపంజేసి పరకాయంబులం బ్రవే శించుటచేతను, ననేకవిధంబుల నీలయయోగంబు సాధింతురు. హఠయోగమనఁగా=ఇంద్రియములకు స్వభావజన్యంబులగు వృత్తులఁ బలాత్కారముగా మరల్పుట. కొందఱు పాయురింద్రియంబున జలం బులాకర్షించి దేహాంతర్గతంబులగు మలంబులఁబైట విడిచి. కంఠగతంబులగు, కఫపిత్తాదులఁ గ్రక్కుచు, షడ్రసంబులవర్జించి, ప్రాణంబునిరోధించి, హంసను కేవలకుంభకంబుననిలిపి, కాయసిద్ధినిఁబొంది, య ణిమాదియష్ట సిద్ధులనంది, దూరదృష్టి శ్రవణాదు లును, గగనసంచారంబునుగలిగివర్తింతురు, దీనినే హఠయోగంబనంబడు. ఈమంత్ర-లయ-హఠయో గులు బ్రహ్మసాక్షాత్కారము లేనివారుగానమో క్షార్హులుగారు. అనిన విని యాశత్రుంజయుండు గురుమూర్తిం గాంచి, మహాత్మా, మీరిప్పుడానతి చ్చిన త్రివిధంబులగు యోగంబులు కష్టసాధ్యం బులు. రాజయోగపద్ధతిం దెలిపినన్నుఁ గృతార్థునిఁ గాఁ జేయుఁడనిన, నామునీంద్రుండిట్లనియె.

రాజయోగపద్ధతి.

రాజనందనా, రాజయోగమనఁగా శరీరకష్టము లేక సర్వవృత్తులఁజేయుచుఁ జిత్తమునుమాత్రము విలక్షణుండగునాత్మునియందు లియ్యపఱచుట. ఇది గృహస్థాశ్రమ తత్పరులకు మిక్కిలియానుకూల్యంబు. ఇది సాంఖ్య తారక అమనస్కంబులని మూడు విధంబులు. అందు సాంఖ్యంబు తత్వవిచారంబును, తారకంబు సంసారదారకంబును, ప్రణవస్వరూపంబును, జిత్తవిశ్రాంతియునునగు నిర్వికల్పసమాధి. అమనస్కంబు యోగామనస్కమనియు, జ్ఞానామనస్కంబనియు రెండువిధంబులు, వానిం బిమ్మట వివరించెద. ముందు సాంఖ్యవిచారంబరయుమని యిట్లనియె.

సాంఖ్యయోగలక్షణము.

రాజాత్మజా! ఆదియందు సకలగుణశూన్యమై పంచావస్థలులేనిదై, కాలత్రయంబులఁ బొరయసిదియై, ఉపాధిద్వయ దోషరహితమై,నిరంజనమై నామరూపంబులులేని సర్వవ్యాపకంబగునచల బ్రహ్మంబుగలదు. దానియందు స్వయంభువును, సర్వసాక్షి స్వరూపుండును, మహాకారణశరీరుండగుహిరణ్యగర్భుండను, నవ్యాకృతుండనొక్కండుపొడమె. అతఁడే సర్వసాక్షి స్వరూపుండగు పరబ్రహ్మంబు. ఆపరబ్రహ్మంబునందు గప్పురంబుననుండు తావి

యుంబోలె. కారణశరీరుండగు ప్రాజ్ఞుండనుమూల ప్రకృతియొకటి ప్రకాశించుచుండును. ఇతఁడే అవిద్యోపాధిగల జీవుండనంబడును. ముందుచెప్పిన హిరణ్యగర్భుఁడే ఈశ్వరుండనంబడును. ఇవేజవేశ్వరులయుత్పత్తివివరము. ఇంకశరీర పంచీకరణ లక్షణంబుల నెఱింగించెద.

స్థూలపంచీకరణలక్షణము.

రాజపుత్రా, స్థూలసూక్ష్మకారణంబులకు వేరువేరుగా పంచీకరణంబులుగలవు, అందు, ఆకాశవాయురగ్ని జలపృథ్వులైదును, సమష్టివ్యష్టిభేదంబుల నొక్కొక్కటియు రెండుగావిభజింపంబడి యిరువదియైదుతత్వంబులయ్యె. ఇవియే తామసగుణాత్మికంబైన స్థూలశరీరంబు. ఈస్థూలపురుషునే విశ్వుఁడని చెప్పంబడును. ఈవిశ్వునకు, ఆకాశతత్వంబులును, నంతరింద్రియంబులుననగు జ్ఞానమనోబుద్ధి చిత్తాహంకారంబులును, వాయుతత్వంబులును పంచప్రాణంబులుననగు సమానవ్యానోదాన ప్రాణాపానంబులును, అగ్నితత్వంబులును జ్ఞానేంద్రియంబులుననగు శ్రోత్రత్వక్కు చక్షుర్జిహ్వాఘ్రాణంబులును, జలతత్వంబులును నగ్నితత్వంబులకు విషయంబులుననగు శబ్దస్పర్శరూపరసగంధంబులును, పృథ్వీతత్వంబులును గర్మేంద్రియంబులుననగువాక్పాణిపాద గుహ్యపాయువులు

నుగూడి స్వరూపనిర్ణయంబయ్యె. ఇక వీనిస్వభావజన్యకృత్యంబుల వివరించెద. జ్ఞాతసమానవాయువునుంగూడి, శ్రోత్రేంద్రియము ద్వారాశబ్దమును గ్రహించి, వాగింద్రియము ద్వారామాటలాడుచున్నది. ఈజ్ఞాతయే మనోరూపకమై వ్యానవాయువునుంజేరి, త్వగింద్రియము ద్వారా స్పర్శనుగుర్తెఱింగి, పాణీంద్రియము ద్వారా దానధర్మపరిగ్రహంబులఁజేయుచున్నయది. ఈజ్ఞాతే బుద్ధిరూపకమై, యుదానవాయువునుంగలిసి, చక్షురింద్రియము ద్వారా నానారూపంబులఁజూచుచుఁ బాదములతోగమనాగమనములుసేయుచున్నయది. ఈజ్ఞాతయే, చిత్తరూపకమై ప్రాణవాయువునుం గూడి జిహ్వేంద్రియముద్వారా షడ్రసంబులఁ చవియెఱింగి, గుహ్యేంద్రియముద్వారా విషయాదుల సుఖించుచున్నయది. ఈజ్ఞాతయే, అహంకర్తృత్వమునుబొంది, యపానవాయువునుం గూడుకొని ఘ్రాణేంద్రియముద్వారా సుగంధ దుర్గంధంబుల మూర్కొని, పాయురింద్రియము ద్వారా మలవిసర్జనముచేయుచున్నది. ఇవి ప్రకృతికి స్వభావజన్యవృత్తులు. వీనితో మనంబునుగూడి యీప్రపంచవృత్తులంజరుపుచుండును.

సూక్ష్మపంచీకరణలక్షణము.

శ్లో॥ “పంచప్రాణమనోబుద్ధి । దశేంద్రియ

సమన్వితం। అపంచీకృతభూతోద్ధం । సూక్ష్మాంగం భోగసాధనం॥" అని చెప్పుటచేత పంచప్రాణంబులగు, సమాన,వ్యాన,ఉదాన, ప్రాణాపానంబులును, మనస్సును, బుద్ధియును, జ్ఞానేంద్రియంబులగు, శ్రోత్రత్వక్చక్షు జిహ్వాఘ్రాణంబులును, తద్విషయంబులగు శబ్దస్పర్శరూపరస గంధంబులును జేరి, సూక్ష్మపంచీకరణంబయ్యె. ఇందుకర్మేంద్రియంబులును, చిత్తాహంకారంబులును లేకపోవుటచేత దీనినే సమాధిలక్షణమనంబడును.

కారణపంచీకరణాలక్షణము.

నేత్రంబునంగలుగు, నీల,ధూమ్ర,కృష్ణ, శ్వేత, పీతవర్ణంబులే, యాకాశాది పంచమహాభూతంబులు. ఇవియే స్థూలసూక్ష్మభూతంబులకు కారణభూతంబులు. మఱియు, చిత్తంబు జ్ఞానసంసర్గంబునుంబొంది, సర్వేంద్రియ సాంగత్యంబునువిడిచి, చిన్మయునియంచే కూడియుండుట కారణస్వరూపునిలక్షణము. అనిచెప్పిన శత్రుంజయుండు 'సద్గురువర్యా' నేనీసాంఖ్యసూత్రంబును, చిన్ననాటనే నాదుతండ్రికింగురుండగు భరద్వాజ మహామునీంద్రునిచేవినియున్నాఁడను. దేవరవారిక నాకుందారకోపదేశంబుసేయుఁడనిన నామునీంద్రుండిట్లనియె.

తారకయోగలక్షణము.

రాజపుత్రా, తారకమనఁగా=సంసారాంబుధి

నిదాటించునది. ఈతారకమునే ప్రణవమనంబడు. ఈశరీరంబున సర్వేంద్రియ సాంగత్యంబువిడనాడి త్రిగుణంబులులేని సుషుప్త్యవస్థయందు సైతము నేది సూర్యచంద్రులను నిడాపింగళనాడులయందా రోహణావరోహణంబులుగలిగి వర్తించుచున్నదో యట్టిహంసుని గురుముఖంబుననెఱింగి, చిత్తస్వరూపుండగు జీవుండు తదేకనిష్ఠాపరుండై ధ్యానించు టయే తారకయోగమనంబడు. శ్లో॥ "దేహో దేవాలయః ప్రోక్తో। జీవో దేవస్సనాతనః। త్యజేద జ్ఞానంనిర్మాల్యం।సోహంభావేనపూజయేత్" అను టచే నీశరీరంబను దేవాలయంబుననుండు జీవుండే బ్రహ్మమగుననితలంచి, యజ్ఞానంబను నింద్రియ సాంగత్యమునువదలి, నిర్మలుండై సోహంభావ మునే జపింపవలయును. దీనినేయజపాగాయత్రియ నియు, బ్రహ్మసూత్రంబనియుఁ జెప్పంబడును. దీనిని జ్ఞానేంద్రియంబగు జిహ్వయనుచిత్తమును హత్తిం చి, దినమునకు నిరువదియొక్క వేయిన్నారునూరు జపింపవలయును. తద్వివరంబెట్టిదనిన, శ్లో॥ "ఆధారే లింగనాభౌహృదయ సరసిజే తాలుమూలేలలాటే। ద్వేపత్రేషోడశారేద్విదశదశదళేద్వాదశార్ధేచతు ష్కే। వాసాంతేబాలమధ్యేడఫ కఠసహితే కంఠ మూలేస్వరాణాం। హంక్షంతత్వార్థయుక్తం సకల దళయుతం వర్ణరూపంనమామి॥ శ్లో॥"షట్చతానిగ

ణేశాయ।షట్సహస్రంస్వయంభువే।విష్ణవేషట్సహ
స్రంతు।షట్సహస్రంపినాకినే । సహస్రమాత్మనేచై
వ।సహస్రంపరమాత్మనే। సహస్రమేకంగురవే।అర్ప
యామికృతంజపం॥'' అనిచెప్పంబడియున్నదిగనుక,
వ,శ,ష,స, యనునాల్గువర్ణంబులుగలదళంబులుగలి
గిన, ఓంకారబీజస్థానంబగు, నాధారకమలంబునకధి
పతియైనవినాయకునకునార్నూరుజపంబులను;లింగ
స్థానంబున, బ, భ, మ, య, ర, ల, యనునారక్ష
రంబులుగల దళంబులుగలిగిన, నకారబీజస్థానంబ
గు స్వాధిష్ఠాన కమలమున కధిపతియైన బ్రహ్మదే
వునకు నారువేలుజపంబులను; నాభిస్థానంబున, డ,
ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, యనుపదియ
క్షరంబులుగల దళంబులుగలిగిన, మకారబీజస్థా
నంబగు మణిపూరకకమలంబున కధిపతియగువిష్ణు
దేవున కారువేలుజపంబులను; హృదయస్థానంబున,
క, ఖ, గ, ఘ, ఙ, చ, ఛ, జ, ఝ, ఞ, ట, ఠ,
యను ద్వాదశాక్షరంబులుగల దళంబులుగలిగిన
శివర్ణబీజస్థానంబగు ననాహతకమలంబున కధిపతి
యగు శివదేవునకు నారువేలుజపంబులను; కంఠస్థా
నంబున, అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ,
ౡ, ఏ, ఐ, ఓ, ఔ, అం, అః, యనుపది
యారచ్చులుగల దళంబులుగలిగిన, వా-బీజాక్షర
స్థానంబగు విశుద్ధకమలంబున కధిపతియగుజీవునకు

వేయిజపంబులను; భ్రూమధ్యంబున, హం, క్షం, అనురెండువర్ణంబులుగలదళములుగలిగిన, య-యనుబీజాక్షరస్థానంబగు నాజ్ఞాకమలంబునకు నధిపతి యగుపరమాత్మునకువేయిజపంబులను; ఫాలభాగంబున సర్వవర్ణంబులుగల వేయిదళంబులుగలిగిన, రాం-బీజస్థానంబగు సహస్రారకమలంబున కధిపతియైన సద్గురుమూర్తికి వేయిజపంబులను నర్పింపవలయును. అని యష్టాక్షరీమంత్రంబు నుపదేశించి సోహంభావనాసక్తచిత్తునింజేసిన,నాశత్రుంజయుండు ముదంబంది, 'మహాత్మా' దేవరవారానతిచ్చిన యష్టాక్షరీమంత్రంబునధం-అనునక్షరంబునకుఁగమలంబుగానమి నామనంబు సందియంబునొందుచున్నయది. అనిన నామునీంద్రుండిట్లనియె. మానసపుత్రా, ధం-అనుబీజాక్షరంబునాదబ్రహ్మంబునలియ్యపడియున్నయది. తద్వివరంబమనస్క-యోగంబున వివరించెద. ఇప్పుడు పద్మాసనస్థుండవై రెండుజాములకాలము తదేకనిష్ఠాపరుండవై పరమహంసుని నీచిత్తంబునంగూర్చి జపించుచుండుము. అనిచెప్పిన, నతండటులఁజేయుచుండెను. ఇట్లునిండువైరాగ్యంబుతోఁ జిత్తంబును నాత్మారామునియందే లియ్యపఱచినిర్వికల్పసమాధియందుండఁగా, దేవమునియగునారదుండు స్వర్గలోకంబునకుంబోయి దేవేంద్రునకుంజెప్పిన, నాపాకారితత్తరపడి తనరాజ్యంబు

గొనునేమోయనిమనంబున దిగులొంది, ఉచ్చైశ్శ్ర
వారూఢుండై వచ్చి యాశత్రుంజయునకుఁ బ్రత్యక్షం
బై, రాజనందనా, నీసమాధినిజాలించినీకువలసినవ
రంబులువేడుమనిన, నాతండుచిత్తమునుమరలించి,
కన్నులుదెఱచిచూచిగురువునకునమస్కరించిన, నా
ముద్గలమహాఋషి, రాజపుత్రా, నీయోగంబునకు
మెచ్చి ప్రత్యక్షంబైన నీదేవేంద్రునకు నమస్కరిం
పుమనిన, నాశత్రుంజయుండు దేవేంద్రునకు నమ
స్కరించి, దేవరాజా, నాదు పూర్వపుణ్యఫలంబు
నంజేసి మీదర్శనంబయ్యె, నాయోగంబుసిద్ధినొం
దె నావుడు నాశచీపతి, రాజకుమారా, నీవలెగు
రూపదేశమైనతోడనే యింత దీర్ఘసమాధి సల్పిన
వారింజూచి యెఱుంగను, నీమనోదృఢత్వంబునకు
సంతసించి, నీకోరికలు సఫలంబులఁ జేయ నీకుం
బ్రత్యక్షమైతిననిన, నతండు, దేవదేవా 'నేనిష్కా
ముండనై గురునాజ్ఞననుసరించి ధ్యానతత్పరుండ
నై యుంటిఁ గాని వేఱొండుకోరికలేదనిన నాపాక
శాసనుండు సంతసించి, యాతని కపూర్వాస్త్ర
రాజంబులనొసంగి, "రాజకుమారా, నీధనుర్గురుం
డగు వీరవర్మచేనీఁబడిన జితారిమత్తనుచంద్రాయు
ధంబు సర్వశత్రు నాశనకరంబు, దానినొక యక్షు
డుశక్తిప్రసాదంబునంబొంది నీగురునకిచ్చె, నతండు
నీకునొసంగెను. అట్టియాచంద్రాయుధంబుచేమహీ

ఖండలనాయకత్వముంబొందు"మని చెప్పి యంత స్థానుండాయెనని చెప్పిన, విని ధర్మనందనుండు దేవస్థానమునీంద్రునకు నమస్కరించి, 'మునీంద్రా, శత్రుంజయమహారాజునకు ముద్గలమహాఋషిబోధించిన జ్ఞానోపదేశంబంతయు నెఱింగింపు'డనిన నతండిట్లనియె.

గద్య॥ ఇది శ్రీమద్రమారమణచరణ సేవాముదితచారిత్రుండును, సుధాకరవంశపయః పారావారరాకాసుధాకరుండును, ఆత్రేయగోత్రపవిత్ర ఆదివెలమకులప్రసూనుండును; సకలనిగమాగమవేద్యుండును, అచలుండునునగు పోకల-శేషాచలము నాయనివారి పుత్రుండగు, పోకల-వేంకటనరసింహారావునాయనిచే రచియింపంబడిన బ్రహ్మజ్ఞానచంద్రోదయంబను శత్రుంజయమహారాజచరిత్రమునందలి ద్వితీయాధ్యాయము.

తృతీయాధ్యాయము.

శ్రీమద్వేదాంతస్వరూపుండగు దేవస్థానమునీం
ద్రుండుయుధిష్ఠురునింగని, ధర్మనందనా,అట్లు ముద్గ
లుండు సాంఖ్యతారకంబులందెలిపి, యమనస్క
యోగంబెఱింగింపంబూని యాశత్రుంజయమహా
రాజునకిట్లనియె. రాజనందనా, నీదగునశ్రాంతప్ర
ణవధ్యానంబునంజేసి దేవేంద్రుండు నీకుప్రత్యక్షుం
బయ్యె. కావున నీకు నిటపైసకల సాంమ్రాజ్యాభి
షేకంబును నష్టైశ్వర్యప్రాప్తియు మోక్షసి
ద్ధియుగలుగుననుటకు సందియంబులేదు. ఇకనమన
స్కభావంబెఱింగించెద, శ్రద్ధాసక్తుండవై వినుమ
నియిట్లనియె.

అమనస్కలక్షణము.

మానసపుత్రా,అమనస్కమనఁగా=మనస్సును
మాయావాగురంజిక్కనీయక, కేవల బ్రహ్మానంద
మునందేలియ్యపఱచుట. "శ్లో॥ దేహేతుపశ్చిమే
భాగే। వీణాదండాఖ్యదేహభృత్। దీర్ఘాస్థిమూర్థ
పర్యంతం। బ్రహ్మదండీతికథ్యతే॥ తస్యాంతేసుషిరం
సూక్ష్మం, బ్రహ్మనాడీతిసూరిభిః। ఇడాపింగళయో
ర్మధ్యే।సుషుమ్నాసూక్ష్మరూపిణీ॥" అనుశ్లోకంబుల
ననుసరించి, కశ్యపాదిమహామునులును, ప్రహ్లాదాది
భక్తశిఖామణులును,నీశరీరంబునందలి పరమహంస
స్వరూపుం డగునాత్మారాామునికిం బశ్చిమభాగం

బునసుండు బ్రహ్మదండియను వెన్నెముకను నాధా
రంబుగాఁగొని, యిడాపింగళులను సూర్యచంద్రనా
డులయందు హంసుని రేచకపూరకంబులచేనడిపిం
చుచు, నాదబ్రహ్మమును లేపి, యినశశిమార్గంబులఁద
ప్పించుచు, నజపకుండలికి సమ్ముఖముగా లేవదీసి
కుంభించుచు, నాయజపకుండలినిభేదించి, హంసుని
సూక్ష్మంబగు సుషుమ్నానాళమున జొప్పించి, బద్ధా
సనంబునం గూర్చుండి, నడుమునునిక్కించి, వదనం
బించుకవంచి, శిరమును వృక్షకుడ్యాదులకుఁబూ
నికచేసి దంతంబులమధ్యను రసనేంద్రియమును
నొక్కకరవ్రేలితోనూటుఁజేసి, పెదవులనుబంధించి,
మఱియొకవ్రేలిచే హంసునిసంచారత్రోవనడ్డగించి
వేరుమార్గంబుననడిపించుచు, రెండవచేతివ్రేళ్లచే,
నీలంపుజ్యోతులఁ జేరంబట్టి, ద్వాదశాంగుళములు
రేచించి, యష్టాంగుళములుపూరించుచు,హంసుని
నూర్ధ్వకుండలిదాటింపంజేయుచు, తటిన్మండల,
మేఘమండల, చంద్రమండల, సూర్యమండల, నక్ష
త్రమండల, వియన్మండల, చిదాకాశ, ధారాకా
శంబులయందలి చిత్రవిచిత్ర కాంతులంజూచుచు,
లోవెల్గున వెలివెల్గుముంగలిపి, యచటసత్తామా
త్రుండును, నిర్విశేషుండును, కర్తృత్వభోక్తృత్వ
ములులేనివాఁడును, సచ్చిదానంద స్వరూపుండును
నగు బ్రహ్మస్వరూపంబునందు జీవస్వరూపుండగు

చిత్తునిలియ్యఁబఱచుటే యమనస్కంబనంబడు. దీని నేకుండలియోగంబంద్రు. ఇదియోగమార్గంబు తెఱంగు. దీనిని సాధించుట బహుకష్టతరంబు. కొందఱీయోగంబునంగన్పట్టుచిత్కళలను దర్శించుటకై యీయమనస్కయోగంబుదుస్తరంబని యెంచిముద్రపంచకంబుచే, దచ్చిత్కళలంగనుచుందురు. అవి ఖేచరి, భూచరి, మధ్యలక్ష్యము, షణ్ముఖి, శాంభవియనినైదువిధంబులు.

పంచముద్రలలక్షణము.

అందు నేత్రముల ముకుళింపఁ జేసియైనను, వికసింపఁ జేసియైననుజూపును ద్రిప్పిభ్రూమధ్యంబుననిలిపి, చిదాకాశమునుజూచునేని ఖేచరీముద్రయనంబడు. నేత్రములను గదలింపక నాసికాగ్రంబున దృష్టిని నిలిపిచూచునేని భూచరిముద్రయనంబడు. అర్ధోన్మీలితనేత్రుండై నాసికామధ్యప్రదేశంబునజూపునిలిపి నిటలంబును దిలకించెనేని, మధ్యలక్ష్యమనంబడు. శ్లో॥ "సర్వద్వారాణి సంయమ్య। మనో హృదినిరుధ్యచ। మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణ। మాస్థితో యోగధారణామ్॥" అను శ్లోకప్రకారం బింద్రియద్వారంబుల నారింటిని నరికట్టి బహిర్ముఖంబైన దృష్టిని మనస్సును నంతర్ముఖంబుగాఁజేసి, హంసుని సహస్రారచక్రంబునం జేర్చి, భ్రూమధ్యస్థానంబున దృష్టినిలిపి, యుంచుటఁదోఁచుచిత్కళావిభూతిని, షండల

త్రయంబునుగనుచు, వీనులనాదంబు లాలకింపుచు, బిందువును జెదరనీకనిలిపెనేని షణ్ముఖియనంబడు. శ్లో॥ "అంతర్లక్ష్యంబహిర్దృష్టి । ర్నిమేషోన్మేషవర్జితా । ఏతేషాశాంభవీముద్రా । సర్వతంత్రేషుగోపితా॥" అనువిధంబైన ప్రాణాదిదశవాయువులను, మనోబుద్ధిచిత్తాహంకారంబుల నొకటిఁగాఁజేసి నేత్రములనుదెఱచి, చూపును జిదాకాశంబున హంసునివర్తించి, యచటిచిత్కళలంజూచుచుండెనేని శాంభవీముద్రయనంబడు. ఈపంచముద్రలు రాజయోగులకర్హంబులుగావు. ఇందులకొక్క యితిహాసంబుగలదు వినుమనియిట్లనియె.

విజయకేతుండను-మహారాజుచరిత్రము.

తొల్లి మగధదేశంబునకు రాజధానియగు ప్రతిష్ఠానపురంబును బాలించెడు జయకేతుండను రాజు సుధర్మయను భార్యయందు విజయ కేతుండను నొకపుత్రునింబడసెను. ఆరాజపుత్రుఁడు శైశవంబుమొదలు వేదాంతశ్రవణంబుసేయ నిశ్చయించి, నిజపురప్రాంత ప్రదేశంబుననుండు నొకమఠంబునకుంబోయి, యచ్చటి జోగులాడుకొను యోగాభ్యాసమహాత్మ్యంబుల నాలకింపుచుఁ దనకు పదియారేండ్ల ప్రాయమురాగానే నొక్కయోగీశ్వరునింజేరి, యాతనికి వివిధశుశ్రూషలొనరించి, యాతనియొద్ద పంచముద్రల లక్షణంబుల నెఱింగి,

యభ్యాసంబుచేయుచుండ, జయకేతుండు, తనపుత్రుండు న్యాయశాస్త్రంబులును, ధనుర్విద్యయు నభ్యసించియు లౌకికవర్తనం బెఱుంగనికతంబున, రాజ్యార్హుండుగాక పోయెనేయని విచారంబు నొందిచింతింపుచుండ,నొక్కనాఁడు దేవమునియగు నారదుండేతెంచినంగాంచి, యాతనినత్యర్థిభయభక్తుల నర్ఘ్యపాద్యాదివిధులంబూజించి, యర్హాసనంబునంగూర్చుండనియమించి, యాతనిపదంబులనొత్తుచు విచారమనస్కుండై యున్నంజూచి యామునీంద్రుండిట్లనియె. రాజచంద్రమా, నీవుసకలైశ్వర్యసంపన్నుండవై యుండియు, నిటుల చింతాపరీతచేతస్కుండవై యుండుటకుగతంబెద్ది యెఱింగింపుమనిన నతండిట్లనియె. తాపసవర్యా, నేననేకవ్రతంబులుసలిపియేకపుత్రునింబడసితి. వాఁడుసకలవిద్యలునేర్చుకొనియోగాభ్యాసంబులజిక్కుపడియుండుటంజేసి లౌకికంబు నెఱుంగఁడయ్యె. నేనిఁక నెవరికి నీరాజ్యంబుగట్టుదు. అనిన విని యమ్మునీంద్రుండా రాజపుత్రునిందన సముఖంబునకురప్పించి యతనితోనిట్లనియె. రాజాత్మజా,రాజయోగంబు శ్రేష్ఠంబనియును, రాజయోగ్యంబనియును,సుసాధ్యంబనియును నెఱుంగనేరక, హఠయోగపద్ధతులంజిక్కువడి కష్టంబులంబొందనేల? నీదగు పూర్వజన్మవృత్తాంతంబునే నెఱుంగుదు. తొల్లినీవొక మునిపు

పుత్రుండవై బదరికాశ్రమంబున ననేకవత్సరంబులు
హఠయోగాభ్యాసంబుచేసినవాఁడవు. కాఁబట్టి నీవీ
భవంబున రాజపుత్రుండవై జన్మించి యోగాభ్యా
సంబులందే యాసక్తిగలిగి యున్నవాఁడవు. ఈజ
న్మంబునను రాజయోగివై యపరోక్షసాక్షాత్కా
రంబుననుభవింపకున్న నీజన్మంబునిరర్థకంబు. అనిన
విని యారాజపుత్రుండుమిక్కిలివిషాదంబునొంది,
మునివరా, నాయందుఁగరుణించి, నాకురాజయో
గంబు తెలియ నెఱింగింపుమనిన, నాదేవమునియిట్ల
నియె. రాజాత్మజా, నీకుదెలుపునంతటిసావకాశంబు
నాకులేదు. దేవేంద్రుండిప్పుడునారాకకై యెదురు
చూచుచున్నవాఁడు. అయిననీకొకయుక్తిఁజెప్పెద,
నీవు బంగాళదేశపురాజపుత్రియగు హేమకాంతా
మణియను దానింబెండ్లాడి యాకాంతమూలంబున
ముక్తికాంతనుం బొందుమనిచెప్పి తిరోహితుండ
య్యెను. అంతనారాజసుతుండునారదమునివాక్యం
బులు వేదవాక్యంబులుగానమ్మి తనతండ్రితోఁదా
నాఖేటంబునకై పోవలయునని కొందఱు పరిజనుల
వెంటఁగొని తనజననీజనకులయనుమతిఁబడసి పురి
నిర్గమించెను.

ఇట్లా విజయకేతుండు పెక్కడవులందిరుగుచుఁ
బెబ్బులులందునుముచు, శుండాలంబులతుండంబులు
ఖండంబులుగావించుచు, భల్లూకంబుల భల్లంబులం

బోడుచుచు, ఖడ్గంబులఖడ్గంబులఁద్రుంచుచుఁ, గి
టులనీఁటెలంగ్రుచ్చుచునీరీతిననేకవిధంబుల మృగ
యావిహారం బొనర్చుచుం బోయిపోయి, యొక్క
వటవృక్షంబుక్రిందవిడిసిదన్నుంబరియనుసరించువారి
నొక్కరినైనఁ గానక యొంటరియై యడవులను ము
నిపల్లెలనుదాఁటిపోవుచు, మార్గంబున వన్యఫలం
బులభక్షించి నీరుఁద్రావుచు, విహారంబునకై సెల
యేళ్ల ప్రవాహములలో నీదులాడుచు, నరణ్యప్రదే
శంబంతయుంగడచి, బంగాళదేశోపకంఠంబునఁ జేరి
రాజుచెంతకుంబోవనొల్లక నేవిధంబున నీహేమ
కాంతామణిం బరిగ్రహింతునో యనిచింతించుచుం
డఁగానచ్చటికిఁగొందఱుబ్రాహ్మణులేతెంచి, తాము
రాజగృహంబునకుఁబోయి స్వయంవరానంతరము
భూరిదక్షిణలంగొనవలయునని మాటలాడుచుండు
వార్తలనాలించి వారిలోనొక్కనింగని, భూసురో
త్తమా, యీయూరనేమి విశేషంబులనిన నాధరా
మరుండిట్లనియె. 'అయ్యా, ఈదేశంబునేలుజయసే
నమహారాజునకు హేమకాంతామణియను నొకపు
త్రికగలదు. ఆకన్యారత్నమునకుస్వయంవరమహో
త్సవంబెల్లిజరిగెడు.' అనవుడు నారాజపుత్రుండు
యాబ్రాహ్మణునకు నమస్కరించి తనయశ్వంబునె
క్కి స్వయంవరస్థానంబునకుంబోయి యందుఁగల
నానాదేశపు రాజపుత్రులనుజూచి యచటనిర్కించి

యుండు హంసయంత్రముంగని దానిక్రిందఁజూ
ట్టుముకురమునువీక్షించి దానిప్రక్కనుండు బాణ
బాణాసనంబులంగని, యాజంత్రమును సమీపించి
దానుధరించినధనస్సునెక్కువెట్టిబాణసంధానంబుఁ
గావించి నెమ్మనమున నారద మహామునిని ధ్యా
నించి ధనుష్టంకారంబుఁగావించి దృష్టిముష్టిధారే
యుండై సమంత్రపూర్వకంబుగాఁబ్రయోగించిన
నాయాశుగంబున నగ్నిజ్వాలలుప్పతిల్లిచిటిలి పెటిలి
యనురవంబులతో మింటికెగసియాహంసనుగాల్చి
క్రిందఁబడనైచిన నచ్చటివారందఱును చేతులుతట్టి
మహానీయుండనికీర్తించువారును, మనల నవమా
నింపవచ్చెననువారును,సితఁడురాజమాత్రుండుగాఁ
డనువారును, నితండు హరుఁడో పురందరుఁడోలేక
రమావరుఁడోయనువారునునైరి. ఆజయసేనమహా
రాజునునల్లుని పట్టపుటేనుఁగుపైనెక్కించి యూ
రేగింపుగావించి తగువిడుదులనెలకొలిపి పురిశృం
గారంబుగావించి యొకశుభముహూర్తంబునదశ
విధవాద్యంబులతోడ నిరువురకు మంగళస్నానం
బులొనరించి వివాహమహోత్సవముగావించెను.
ఆయయిదవరేయి పడకటింట సావిజయకేతుండు
హేమకాంతామణింగని, ప్రాణనాయకీ, నాకురాజ
యోగంబుకలిగియుపద్ధతి నెఱింగింపుమనిన, నాబిస
రుహాపత్రనేత్రి యాతనింగని, నాథా, కొన్నిదినం

ఖులుతడయును, పిమ్మట మనమిరువురము నాదు గురుండగు దృశ్యమహామునిచెంతకరిగి, యతనిచే బోధితులమై యోగసిద్ధిం జెందెదము. అనిన విని యాదృశ్యముని యెవండనియడిగి, యాతనినగ స్త్యమునిపుత్రునిగానెఱింగి,సంతుష్టచిత్తుండై యుండె. అంతఁగొద్దిదినంబులకు "ఆడబోయినతీర్థ మెదుర య్యె" నన్నట్లులాదృశ్యమునీంద్రుండు నిజగృహంబునకు విజయముసేయుటంగని, యాతనినర్ఘ్యపాద్యాది విధులంబూజించి, తనయంతిపురంబునకుఁ దోడ్కొనిపోయియుచితాసనంబునగూర్చుండనియమించి పదంబులనొత్తుచుఁ దనపతియభిప్రాయంబు నెఱింగించె. అత్తఱి నావిజయకేతుం డతనికిఁ బ్రణమిల్లి, మహాత్మా, నేనింతకాలము పంచముద్రలనభ్యసించుచుంటి కొన్ని దినంబులకుమున్ను నారదమునీంద్రుండరుదెంచి నేనభ్యసించుమార్గంబులు కష్టతరములనియు, హఠయోగసంబంధములనియు నావంటిరాజపుత్రులకు నర్హంబులుగావనియు, రాజయోగంబునే గ్రహించుమనియుజెప్పియంతర్ధానుండాయెను. కాఁబట్టిదేవరవారునాయందుఁగరుణించి మనోవిశ్రాంతినింబొందింపుఁడని ప్రార్థించిన, నామునీంద్రుండుకడుసంతసించియాతనికినేనునీకుంజెప్పిన నీపరమహంసభావంబును, కుండలియోగంబునుబోధించి,స్వస్వరూపానందముంబొందించి నిజేచ్ఛంజని

యెను. అంతనారాజసుతుండును నిజభుజబలపరాక్రమాతిశయంబునసకలరాజన్యులగెలిచి, కీర్తిమంతుండై, హేమకాంతామణినింగూడి యనేకసంవత్సరములు రాజ్యమునుబాలించి తుదకు నిరువురు విదేహకైవల్యంబునుంబొందిరి. కావున, నీవునునీకుండలిమార్గంబునభ్యసించుచుండుము. అనిచెప్పెనని నవనిధర్మనందనుండు దేవస్థానమునీంద్రునకు నమస్కరించి, మునివతంసమా, పిమ్మట నెన్నిదినంబులకు నా ముద్గలమహామునీంద్రుండు, శత్రుంజయమహారాజునకుసచ్చిదానందలక్షణంబునెఱింగించెనో తెలుపుండనిన, నతండిట్లనియె.

గద్య॥ ఇది శ్రీమద్రమారమణచరణ సేవాముదితచారిత్రుండును, సుధాకరవంశపయఃపారావారరాకాసుధాకరుండును, ఆత్రేయగోత్రపవిత్ర-ఆదివెలమకులప్రసూనుండును, సకలనిగమాగమవేద్యుండును, అచలుండునునగు పోకల-శేషాచలమునాయనివారిపుత్రుండగు, పోకల-వేంకటనరసింహారావునాయనిచే రచియింపంబడిన బ్రహ్మజ్ఞానచంద్రోదయంబను శత్రుంజయమహారాజుచరిత్రమునందలి తృతీయాధ్యాయము.

చతుర్థాధ్యాయము.

శ్రీమదనంతవేదాంతార్థవిదుండగు దేవస్థానమహాముని, యజాతశత్రునవలోకించి, పాండునందనా, అట్లు ముద్గలమునీంద్రుండు మానత్రయంబులాశత్రుంజయుని నమనస్కయోగారూఢునింజేసి, యాతనినిశ్చలవైరాగ్యంబునకు మెచ్చి, యాతనికి సచ్చిదానంద మార్గక్రమంబుం జెప్ప నుపక్రమించె.

సచ్చిదానందలక్షణము.

రాజాత్మజా, "శ్లో॥ ద్రష్టృదర్శనదృశ్యానాం । విరామోయత్రవాభవేత్ । దృష్టిస్తత్రైవకర్తవ్యం । ననాసాగ్రావలోకనం॥" అను ప్రమాణముంబట్టి, యేస్థానమునందు మానసేంద్రియంబుతోడ ద్రష్టయగు కారణస్వరూపుండును, జూడ్కియు, దృశ్యంబును విలయమగునో, యచ్చటనే దృష్టినిలుపవలయును గాని, ముద్రాభ్యాసుల తెఱంగున ముక్కుతుదను దృష్టినిలుపరాదు. దీనినే జ్ఞానామనస్కమనంబడు. దీనినే యాపోజ్యోతిదర్శనంబనంబడు. ఆపోజ్యోతియనఁగా శుద్ధచైతన్యుండగు, పరమాత్ముండు జలంబున బ్రతిఫలించిన స్వరూపంబు. దీనినే యార్యదర్పణయోగమనియు, సాక్షిస్వరూపదర్శనంబనియు నార్యులు చెప్పుదురు. ఇదిమిక్కిలి నునాయాసము, కావున ప్రపంచజ్ఞానంబునుమఱచి, శ్రీమన్నారాయణమూర్తియగు కారణ స్వరూపు

నింగనుము, “శ్లోకం॥ బహిరంతశ్చ భూతానా । ము
చరంచరమేవచ। సూక్ష్మత్వా త్తదవిజ్ఞేయం । దూర
స్థంచాంతికేశతత్ ॥” అనుప్రమాణముంబట్టి యా
బ్రహ్మంబు సమస్తచరాచరంబులయందుబహిరంతం
బులనుండునదియు, సూక్ష్మస్వరూపంబై నదియుఁ బిపీ
లికమార్గంబునఁ దెలియుటకశక్యమైనదియు, నజ్ఞానికి
దూరమైనదియు, జ్ఞానికిఁ గరతలామలకంబునునై
యున్నది. అట్టిబ్రహ్మస్వరూపంబు నీకునెఱింగించె
దఁ జూడుమని యార్యదర్పణంబున, “శ్లో॥ నీలతో
యదమధ్యస్థా। విద్యుల్లేఖేవభాస్వరా।నీవారశూకవ
త్తన్వీ। పీతాభాస్యాత్తనూపమా॥ తస్యాశ్శిఖాయా
మధ్యే పరమాత్మావ్యవస్థితః॥” అను శ్రుతిననుస
రించి, నల్లకలువకు మధ్యభాగంబున సుషుమ్నయ
నునొక సన్నబిలంబుగలదు. అందు మహాకారణ
స్వరూపుండగు పరబ్రహ్మంబొండుగలదు. అందుండి
మెఱుపుతీగవంటి ప్రకాశంబుగలిగి వడ్లగింజమొన
విధంబున, నణుస్వరూపమై శుద్ధస్ఫటికాకృతిని వెలు
గుచు, నంతర్బహిర్వ్యాపకత్వంబులుగలిగి, సూర్య
చంద్రాగ్నులకుఁ దనకళలన్నియునిచ్చి తానునిష్క
ళస్వరూపుండై యుండును జూడుమని చూపించిన,
నారాజనందనుండు దర్శనామాత్ర విభ్రాంతచిత్తుం
డై నిజమనోమారుతంబు లందైక్యపడుటచేఁగొం
తసేపు ప్రమాన్పడియుండి, పదంపడి, యాముద్గల

మహాఋషికినమస్కరించి, మునివరా, దీనినిజకట్టం
గావిశదపఱచుఁడనిప్రార్థించిన, నామునీంద్రుండిట్ల
నియె. మానసపుత్రా, “శ్లోకం॥ నాహంవేదైర్న
తపసా । నదానేననచేజ్యయా । శక్యఏవంవిధోద్ర
ష్టుం। దృష్టవానసిమాంయథా॥” అనుప్రమాణము
ననుసరించి, యింతకుమున్ను నీవనుభవించిన స్వ
స్వరూపదర్శనము వేదపారంగతులకుగాని, తపో
గరిష్ఠులకుగాని, యజ్ఞనిరతులకుగాని దుర్లభంబు.
మఱియు, “శ్లోక॥ ఊర్ధ్వామ్నాయగురోఃపదంత్రి
భువనోంకారాఖ్యసింహాసనం । సిద్ధాచార సమస్త
వేదపఠితంషట్చక్రసంచారిణం । అద్వైతస్ఫురద
గ్నిమేకమమలంపూర్ణప్రభాశోభితం । శాంతంశ్రీగు
రుపంకజంభజమనశ్చైతన్యచంద్రోదయం॥” అను
ప్రమాణంబునుంబట్టి వేదవిదితంబును, ఓంకార
సింహాసనంబున నధిష్టించినదియును, షట్చక్రసంచా
రియును, దనకు రెండవదిలేక, తేజోమయంబై ప్ర
కాశించునదియుననగు బ్రహ్మజ్ఞాన చంద్రోదయం
బను శ్రీగురుస్వరూపమునుసేవింపుము. ఈచంద్రో
దయ దర్శనమే బ్రహ్మసిద్ధి. దీనినే ప్రత్యగభిన్నాద్వి
తీయ పరబ్రహ్మమనియు నసంగత్వ, విభుత్వ, స్వ
చ్ఛత్వములచే నొప్పునదియనియు, జ్ఞానస్వరూపమ
నియు, నిర్వికారమనియు, నపరిచ్ఛిన్నానందబ్రహ్మ
మనియు, శుద్ధచైతన్యమనియు, నిరాలంబమనియు,

నంతర్బహిర్వ్యాపకతేజోమయమనియు, రాగాది విషయంబులనంటని ముక్తికాంతయనియుఁ జెప్పంబడును. ఇందు, "శ్లో॥ ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యంనిరామయం। సర్వశూన్యం నిరాభాసంసమాధిస్తస్యలక్షణం। త్రిశూన్యంయోవిజానీయాత్ సద్యోముచ్యతేబంధనాత్॥" అనుటచే, కానఁబడుచున్న దేహాదిసమస్తప్రపంచమున్ను, మనస్సున్ను, బుద్ధియును శూన్యమైనిరామయమగుచున్నది. ఇట్లు సమస్తమునుశూన్యమై నిరాభాసమైనదే సమాధిలక్షణమనంబడు. ఈశూన్యత్రయంబునెవఁడుదెలుసుకొనునో, యతఁడేముక్తుఁడనంబడు. అనినవిని శత్రుంజయుండుప్రముదితస్వాంతుండై, గురువరా, యీకనుపించెడు సర్వసాక్షి స్వరూపంబు సూక్ష్మరూపమై యానల్లకలువలమధ్యనే కాన్పించుచున్నదిగాని,యఖండత్వంబునుంబొందినట్లు చూపట్టదు. మఱియు నవాఙ్మానస గోచరంబైన బ్రహ్మంబొండుగలదనిప్రసిద్ధి. అట్లుండ నీజ్యోతిస్వరూపం బింద్రియగోచరంబై యానందంబుగలుగఁ జేయుచు సుఖంబునిచ్చుచున్నదిగాని యట్టిసుఖదుఃఖంబులులేని యఖండపరిపూర్ణంబుఁ జూపింపుఁడనివేడిన నాముద్గలమునీంద్రుండిట్లనియె.

పరిపూర్ణభావము.

మానసపుత్రా, నీవగుబుద్ధి సూక్ష్మతకును యు

క్తివిశేషంబునకునుమెచ్చితిని. పూర్వజన్మసుకృతంబునంజేసి పూర్ణభావస్ఫురణనీకుంగలిగె. ఇంతకుమున్ను నీకుఁజెప్పిన జ్యోతిరూపకంబగు సచ్చిదానందముచేతనే యాపరిపూర్ణంబు నరయవలయు. అదెట్లనిన "శ్లో॥ ఉల్కాహస్తోయదాకశ్చి । ద్ద్రవ్యమాలోక్య తాంత్యజేత్ । జ్ఞానేనజ్ఞేయమాలోక్య।పశ్చాత్ జ్ఞానంవినశ్యతి" యనుప్రమాణమునను సరించి యేప్రకారమొకవస్తువును వెదకుటకై దీపంబుచేఁబూని యావస్తువుదొరకినవెనుక నాదీపముతోటిపనిలేదో,యావిధంబునసచ్చిదానందంబును,శుద్ధయెఱుకయునగుజ్ఞానముచేతజ్ఞేయమనుపేరఁబడినపరిపూర్ణంబునుదర్శింపవలయును.అనఁగా ఆకాశస్వరూపంబును శబ్దగుణకంబునునగు నాత్మనిచేత నాహోజ్యోతులను, వానిచే సర్వదోషరహితంబును, నామరూపరహితంబును, ద్వంద్వశూన్యంబునునగు పరిపూర్ణంబుఁజూచుము. "శ్లో॥ అమాత్రంశబ్దరహితం స్వరవ్యంజనవర్జితం । బిందునాదకళాతీతం యస్తంవేదసవేదవిత్॥" అనుటచేహ్రస్వదీర్ఘప్లుతాది శబ్దంబులకతీతమైనదియు, నక్షరంబులతోఁగూడిన పదవాక్యంబులు లేనిదియు, మూలప్రకృతియనందగుబిందువును ప్రకృతియనఁబడునాదంబును, కళాస్వరూపంబగు నాహోజ్యోతిని నతిక్రమించినదియు, నగు పరిపూర్ణమును . నెవ్వఁడెఱుంగునో యతఁడే

వేదాంతతత్వజ్ఞుండనంబరగు. "శ్లో॥యదేకంనిష్క-
ళంబ్రహ్మ । వ్యోమాతీతంనిరంజనం।అప్రతర్క్యమవి
జ్ఞేయం । వినాశోత్పత్తివర్జితం॥" అనుప్రమాణము
చేత నేదిసజాతీయవిజాతీయస్వగతభేద శూన్యమై
కళలులేనిదై యాకాశమను శబ్దగుణకమునుమీఱి
నదై, సర్వదోషరహితమై యవాఙ్మానసగోచరం
బై, శ్రుతియుక్తులచేఁ దెలియఁగూడనిదియై, చావు
పుట్టుకలులేనిదై నిండియున్నదో, దానినేబట్టబయల
నంబరగు పరిపూర్ణంబనిచెప్పంబడు. అనికనుసాజ్ఞచే
నచలంబును, నవ్యయంబును, ననంతంబును, నసం
గంబును, నలిప్తంబును, నగునిత్యసత్య శుద్ధపరిపూ
ర్ణబ్రహ్మంబును నెఱింగించి, మానసపుత్రా, "జగ
న్మిథ్యాబ్రహ్మసత్య" మనెడుప్రమాణముచే, కల
యందుఁగానుపించు నామరూపాదుల తెఱంగున
పంచభూతాత్మికంబగు నీప్రపంచంబు మిథ్యాస్వరూ
పంబు. సర్వశూన్యంబగుపరబ్రహ్మమనంబడునీబట్ట
బయలు జాగరణస్వప్నసుషుప్తి తుర్యతుర్యాతీతం
బులయందును నశించక స్వతస్సిద్ధమైయుండును.
ఈబట్టబయలునకంటె నొండేమియులేదు. నీకుఁగా
నుపించు నామరూపాత్మికంబగు నీప్రపంచంబునిలు
కడగా నిలుచునదిగాదు. "యదృశ్యంతన్నశ్య"
మనుటచేత నేయేవస్తువులు చూడఁబడుచున్నవో
యవియన్నియు నీటిబుగ్గలచందంబున మటుమాయ

ముత్తై పోవుచున్నవి. “శ్లో॥ ఇంద్రజాలమిదం సర్వం। యథామరుమరీచికా।అఖండితమనాకారం। వర్తతే కేవలంశివం॥” యనుప్రమాణముంబట్టి యింద్రజాలంబుభంగింజూపట్టునీసమస్తప్రపంచమున్ను మృగతృష్ణయుంబోలె నస్థిరంబై కేవల పరిపూర్ణంబును, నద్వితీయంబును,మంగళస్వరూపంబుననగు, పరబ్రహ్మంబుమాత్రము సర్వకాల సర్వావస్థలయందును దోచుచుండును.ఇందుకుసందియము లేదు.నీకు సంశయంబుగలిగినయెడలఁ జెడిపోదువు. “శ్లోకం॥ అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ।సంశయాత్మావినశ్యతి।నాయంలోకోస్తినపరో।నసుఖంసంశయాత్మనః॥” యనుశ్లోకము ననుసరించి జ్ఞానహీనుండున్ను నశ్రద్ధగలవాఁడును, సంశయాత్ముండును జెడిపోవుదురు. సంశయమనస్కునకు నిహపరలోకంబుల సుఖంబులుగలుగవు. సంశయమునొందుటచే నెంతటిగురుభక్తుఁడైనను దుర్గతింబొందును. ఇందులకొక్క యితిహాసంబుగలదు వినుమనియిట్లనియె.

దృఢచిత్తుండను జ్ఞాని-సందేహించినకథ.

రాజనందనా, తొల్లికర్ణాటకదేశంబునకనతిదూరంబుననుండు నొకమఠంబున దీర్ఘసాధుండను నొక మునిపుంగవుండుగలఁడు. అతఁడు భ్రాంతిసమన్వితంబగు నీజగంబును దబ్బరగానెంచి, క్షేత్రక్షేత్రజ్ఞాతీతంబగు పరిపూర్ణమునందెనిండియుండెను.అత

నికి బ్రహ్మచారియు, శమాదిసద్గుణాన్వితుండును, మహాయోగియునగు దృఢచిత్తుండను పేరుగల నొక శిష్యుండు, పూర్ణభావంబునుంగోరి, వివిధశుశ్రూషలొనర్చుచుండెను. ఆగురుండునుదనకు సాధనసంపత్తిగలశిష్యుండబ్బెనని సంతసించుచుండెను. ఇట్లు దృఢచిత్తుండు సద్గురువును పరబ్రహ్మస్వరూపముగా భావించి, సర్వలౌకికధర్మంబులవిడనాడి, గురుపాదమేగతియని యాతనిననేకవిధంబులసంతుష్టినిఁగాఁ జేయుచుండెను. ఈవిధంబునబండ్రెండువత్సరంబులు గడచినపిమ్మట దీర్ఘసాధుండు శిష్యునిదృఢచిత్తంబునకుమెచ్చి యాతనింజీరి, మానసపుత్రా, నీవు మిగుల సూక్ష్మబుద్ధిగలవాఁడవగుటంజేసి, నీవెఱింగియున్న యూహాజ్యోతులచేత నీపరిపూర్ణబ్రహ్మమును దర్శింపుమని కనుసాజ్ఞ సేయ, నాదృఢచిత్తుండొక ఱెప్పపాటుకాలంబులో గ్రహించినవాఁడయ్యెనునా స్వరూపంబు·నామరూపరహితంబగుటంజేసి, యేమి చెప్పను బాలునొక,యింతేగదాయనియలక్ష్యంబునను సందేహంబుననుబలికెను. అంతనాగురుండు, (నమ్మినవానిననట్టేటవిడుచుటమేరగా) దనులోకోక్తి చేఁదన్ను బండ్రెండుసంవత్సరంబులుగాగాచిశుశ్రూషలొనరించుచున్న శిష్యుని వ్యర్థముగాఁబోనివ్వరాదనితలంపున, నప్పుడు శిష్యునింగని, మానసపుత్రా, ఇంతియగాదు. ఇంకనునున్నయది. నీవుపం

దేహింపంబనిలేదనియును, బిమ్మట బోధించెదనని యునుజెప్పెను. అందుకాశిష్యుండు తనమనంబునం గలిగిన సంశయంబును విడిచి, సద్గురు కటాక్షంబునకై యెదురుచూచుచుండెను. అంతంగొన్ని దినంబులకు నాదీర్ఘసాధునకు నంత్యకాలంబు సమీపించుచు నాగురుండు శిష్యునవలోకించి, మానసపుత్రా, హంసచక్రంబుల నతిక్రమించి, యీబొంది నుండి వెడలిపోవునట్లున్నయది, నీవుత్వరగాఁబోయి కొంతవేడినీళ్లుదెమ్ము, మిక్కిలి తాపమగుచున్నదీ, యనినవిని యాదృఢవ్రతుండుపాత్రనొకటిఁ బుచ్చుకొని యూరిలోనికింబరుగిడెను. ఇంతలోనాదీర్ఘసాధుండుతనశిష్యుఁడువచ్చునంతదనుకదనప్రాణములు నిలువవనినిశ్చయించి, తనప్రక్కనుండునిసుకభూమి మీఁద, "శిష్యతిలకమా, నేను నీకుబోధించినదానికంటె వేరొండులేదు. ఈమాయయెఱుకకుమూలములేదు. పరిపూర్ణమగు నీబట్టబయలేసత్యము. ముందునీమనస్సుచంచలవృత్తినుండుటచేత నాబోధకోటికివైచిన జల్తారుకుళ్లాయివిధంబున నిరర్థకంబయ్యె"నని వ్రాసి తాను నేత్రములను మూసికొని ప్రాణములవిడిచెను. అంతఁగొందఱు దొమ్మరవాండ్రాత్రోవను బోవుచు వారిలో నొక దొమ్మరది యచ్చట వ్రాసియున్నవాక్యంబుల నొకతాళపత్రంబుపై వ్రాశి యాకమ్మను తనకుడిచెవినింబెట్టుకొని,

యూవాక్యంబులఁ గొన్నింటినిం దుడిచివైచి, తన వారింగూడిపోవుచుండెను. ఇట నాదృఢచిత్తుండు పరుగున వేడినీళ్లుదెచ్చి, తనగురుండు ప్రాణములను విడిచియుండుటంజూచి, మిగులదుఃఖితుండై యూ తనిప్రక్కనవ్రాసి తుడిపియున్న వాక్యములనుజక్క గాఁదెలియకుండుటకై వగచి, యచ్చట మేకలం గాచుచుండెను గొల్లపిల్లవానింగని, ఓరీ, యీమా ర్గంబున నెవరుపోయిరనియడిగిన, వాఁడు, అయ్యా, యొకదొమ్మరది య్యీమార్గంబునంబోవుచు నిందే మోవ్రాసుకొని యూతాటాకును గుడిచెవినింబెట్టు కొని యిట్లుత్తరముగాబోయె" ననినవినియాదృఢ చిత్తుఁడు తనలో, నకటా!సద్గురుఁడిచట నానిమిత్త ముగా నేమివ్రాసెనో, తెలియదు. అట్టిరహస్య వాక్యంబుల నాదొమ్మరది వ్రాసుకొని తుడిపిపో యెను. దీనినేనెట్లుసాధించుట,యెట్టులైనగురునకు సమాధిక్రియలుజరిపి పిమ్మట దానిబరియనుసరించి, దానికి శుశ్రూషలైనఁజేసి, మనకార్యంబుసాధింప వలయుననితలపోసి, సద్గురునకు సమాధిక్రియలునె రవేర్చి. నలువదిదినంబులాసమాధిపై, ధూపదీప నైవేద్యములాదిగాగల పూజలొనరించుచు,నచట నేశయనించుచు, నీవిధంబున నలువదిదినంబులుగ డపి, తదనంతరముప్రయాణమై యుత్తరపుదిక్కు నుంగూర్చిపోవుచు, నచ్చటచ్చట వారిపోబళ్లవిచా

రించుచుం బోయి పోయి యారుమాసంబులకును జ్ఞయునీపట్టణంబున వారినింగనిపట్టి యాదొమ్మరది చెవినిధరియించియున్న క్రొత్తతాళపత్రంబుంగని, యదియతానుగోరిన పత్రంబుగానిశ్చయించి, తన లో, “ఔర! దీనిచెవినుండు కమ్మనెటులగ్రహించుట, నిద్రించుచోఁ బుచ్చుకొనియెదనన్న ద్రోహంబును, నడిగెదనన్న నదిగోపించుననుభయంబును; నాము దీఁదాఁకినొంచుచున్నయది, దీనినెట్టులేనిమంచితనం బునఁ గొనవలయు,” ననియెంచి, యాదొమ్మరదా నిం జేరి, యామెకునమస్కరించి “యమ్మా, నేను దిక్కులేనివాఁడను. మీయొద్దనుండి డోలువాయిం చెద” ననిప్రార్థించి దానిసమ్మతింబడసి, వారితోఁ గూడ దేశదేశంబులకుంబోవుచు, వారాడునపుడు డోలువాయింపుచు, వారైయొసఁగినయాహారమును గుడుచుచు, నీవిధంబున నైదువత్సరంబులుగడిపి, తుదకుఁ బాంచాలదేశంబునుం జేరిరి.

ఆపాంచాలదేశంబును బాలింపుచుండిన చిరకీర్తిమహారాజుమిక్కిలిసత్యసంధుఁడై దానశీలుఁడై ధర్మయుక్తంబుగఁ బ్రజారక్షణంబుసేయుచుండ, నొకనాఁడారాజసభకు నంగీరసుండను మహామునియే తెంచినంగాంచి యెదుర్కొనితోడ్తెచ్చి యవాఁ సనంబునంగూర్చుండఁబెట్టి యాతనినర్ఘ్యపాద్యాది విధులంబూజించి క్షేమవర్తమానంబుల నడిగిన,

నతండు మిక్కిలి సంతసించి, "ధారుణీశా, నీవు మహాదాతవని లోకులచే బ్రశంసింపంబడియును, 'నాన్నోదకసమందానం' అనుటచేనీవెన్ని దానంబులుచేసినను నన్నోదక దానంబులకు సమానంబులు గావు, కావున నీవిటపై నొకయన్నసత్రంబుగట్టించి యెల్లరకును నాత్మసంతుష్టిఁగావింపుము. అందు సత్పాత్రదానంబు సేయుటచేత నైహికాముష్మిక సుఖంబులొదవు, ననిన, నాచిరకీర్తి యాతనికినమస్కరించి, ఋషిశ్రేష్ఠమా, పాత్రాపాత్రంబులనెట్లు లుంగుట, దానికిందగిన యుపాయంబు చెప్పుఁడనిన నామునివరుండిట్లనియె. 'రాజోత్తమా' నేనునీమేడ యందొకగంటఁగట్టించెద, నీవుప్రతిదినంబుననన్న దానంబుసేయుచుండుము. ఈగంటతనంతఁటదానె న్నడుమ్రోగునో, నాటికొకసత్పాత్రయగు పురుషుండు భుజియించెననుకొమ్ము.' అనిచెప్పిగంటనుగట్టించిపోయెను. అంతనానరేంద్రుఁడు మహర్షి వాక్యంబులుసత్యంబులుగానమ్మి, యొకయన్నసత్రంబునుగట్టించి ప్రతిదినంబును వేలకొలఁదిజనంబులకు నన్నదానంబుచేయుచుండెను. ఇట్లుపండ్రెండు సంవత్సరములు నన్నసంతర్పణఁజేయుచుండియు నొకనాఁడైనను నాగంట మ్రోగకుండుటకై చింతించి, తనమంత్రియగు మేధానిధింజూచి, "యమాత్యవర్యా, కొందఱుసోమరితనంబుచేతను, దారిద్ర్య

ముచేతను, పురవాసంబువిడనాడి తలలును, గోళ్ల ను, గడ్డములనుబెంచుకొని, లోకోపకారులుగాక, మానులమని వనవాసులై చరింపుచుందురు. అట్టి వారిబూటకపుమాటల పాటిగానెంచి యీగంట నొకటిగట్టించితి, వారివాక్యంబులు నమ్మఁదగినవి గావు, నీవేమిసెప్పెద" వనియడిగిననామంత్రివరుం డిట్లనియె. రాజోత్తమా, మహాఋషుల వాక్యంబు లసత్యంబులుగావు. ఈగంట మ్రోగునట్టిసత్పాత్ర యిదివరకు సంభవించియుండఁడు. వేలకొలఁది యపాత్రులగుజనులు భుజియించినను నొకసత్పా త్రకు సమానంబుగాదు. కావున మనముశాంత ముగా నింకను విచారింతమనిపలికెను.

అంతంగొన్ని దినంబులకు నాదొమ్మరవాండ్రీ యూరుఁజేరియచటగూడెముగావించుకొనియుండి, యొకనాఁడాదొమ్మరది దృఢవ్రతుఁడు మిక్కిలియగ్గి దాఁకియుంటంగని, యయ్యా, నీవుమిగుల నాకొని యున్నావు. ఇచటభుక్తమగుటకుఁ జాలాసేపగు. నీవీయూర నుండుసత్రంబునకుం బోయియడిగిన, నీకు నాహారమిత్తురుపొమ్మనిన, నాతండును, వల్లె యని సత్రంబునకుంబోయి, యచ్చట వంటచేయు వారు సంతర్పణతీఱినపిమ్మటతత్పాత్రల శుద్ధిచేయు చుండఁగాఁగని, వారినినన్నంబడిగినవారునంతయు దీఱియు నలనిపైఁగరుణించి, మాఁడన్నము గొంత

యుండినం దెచ్చియిచ్చి యంపిరి. ఆదృఢచిత్తుండు దానింగొని యొకకొలనుచెంత కరిగి యచటదానిం గుడిచి, నీరుంద్రావి, గూడెంబునకుంబోయెను. ఇంతలోనాగంట తనంతటఁదానుగొప్పధ్వనితో మ్రోగినవిని, యాపృథ్వీశుండును, మేధానిధియు నచ్చెరువంది చయ్యననన్నసత్రంబునకరుదెంచి, యచ్చట వంటచేయువారింజూచి, "యిచ్చటెవ్వరైననిపుడు భుజియించియుందురా" యనియడిగిన, నావంటవారు, "మహాప్రభూ, మేముసంతర్పణదీఱి పాత్రలు శుద్ధిచేయుతఱినొకభిక్షుకుండువచ్చియన్నమడిగెను. మేము మిగిలినమాడన్నమును నిచ్చిపంపితిమి, ఇంతియగాని, "వేఱొకనికిని నన్నముపెట్టినవారముగా" మనిపలికిరి. అంతనారాజువారినింజూచి "రేపటికినే సమయముననైననువచ్చి యతఁడన్నంబునడిగిన, లేదనిచెప్పక ముందుగానాతనికివడ్డింపవలయు." ననియాజ్ఞాపించి, నిజప్రాసాదంబునకేగెను. ఆమరునాఁడుదయమున నాదొమ్మరది, యాదృఢచిత్తునింగని, యయ్యా, నేఁడును నాసత్రంబునకే కొంతముందుగాఁబోయినఁ, దృప్తిగా భుజియింపవచ్చు" నని యాతనిసత్రంబునకుంబంపెను. అట్లా దృఢచిత్తుండు సత్రంబునకుంబోయి యన్నమడిగిన, నావంటవాండ్రాతనింజూచినతోడనే, రాజాజ్ఞనుజ్ఞప్తికిం దెచ్చుకొని మిక్కిలి వినయంబుతో

నాతనికిఁబాద ప్రక్షాళనంబునకై జలంబులఁగొని తెచ్చియిచ్చిపీఠంబుపైఁగూర్చుండనియమించి,పెద్ద విస్తరవైచి, తిన్నఁగావడ్డించుచు,నాతనిరాక యువనీశునకునివేదింపనొక్కనింబంపిరి.దృఢచిత్తుండును, దనవిస్తరియందుంచిన యన్నంబును బదార్థంబుల నన్నింటిని నొకటిఁగా నేతితోఁగలిపి, సద్గురునకర్పితంబుగా మొదటికబళంబునుమెసవిన తోడనే గంటమ్రోయ నారంభించెను. ఆసమయంబునరాజును మంత్రియునరుదెంచి,యెదురుపడినలేచిపోవుననుశంకచేయుతండు భుజించుపర్యంతముమఱుఁగుపడియుండిరి. అతండు భుజించునప్పుడెల్ల నొక్కొక్కకబళంబునకును నొక్కొక్కతూరి గంటమ్రోయుచుండెను. ఇట్లు ప్రతిగ్రాసంబునకును గంటమ్రోగుటకు రాజును మంత్రియు నచ్చెరువంది,యితఁడేమహాత్ముండనితలంచుచునాతఁడుభుజించినతోడనే యాతని నాలింగనముచేసికొని మామందిరంబునకు విచ్చేయుఁడనివేఁడిన నతండిట్లనియె, "రాజోత్తమా, నేనుదొమ్మరవాండ్రయొద్దడోలువాయించువాఁడను." అనినవిని పుడమితేఁడచ్చెరువంది, మహాత్మా, నీవంటిపుణ్యాత్ములు దొమ్మరవాండ్రవద్దడోలువాయింపవలసినగారణంబేమొకో, తెలుపుఁడనిన, నాదృఢచిత్తుండు రాజుంజూచి. "మానవేంద్రా నేను పండ్రెండుసంవత్సరములు దీర్ఘసాధుం

డను మహామునికిశుశ్రూషలొనరించి సకలవేదాంతధర్మంబులఁదెలిసితి. అతనికంత్యకాలంబు ప్రాపించుడునన్ను నీళ్లకై బంపినేవచ్చునంతలోఁ గొన్నివాక్యంబుల భూమిపై వ్రాసి పరమపదముంబొందెను. ఇప్పుడేఁగొలుచు దొమ్మరదితద్వాక్యంబులనొకతాళపత్రంబునవ్రాసి కుడిచెవింబెట్టుకొనియున్నయది. అదిమొదలు నేటిదనుక దానినేగొలుచుచు నదియొసంగిన భుక్తమును భుజించుచున్నవాఁడను. ఇప్పటికినారుసంవత్సరంబులాయెను. ఇంకను నాకమ్మసంభవింపకనేయున్నయది. ఆకమ్మనుఁదెప్పించియిచ్చిన నేనెందునుబోవువాఁడనుగా" ననిచెప్పిన నతండట్లేయని యాతనివిడిపించి, "పుణ్యాత్మా, యాకమ్మను బొందినపిమ్మట నాదునుద్యానవనంబునకు వచ్చియుండుమ" ని ప్రార్థించి యాతనిసెలవుపొంది నిజమందిరంబునకుంజనికొండఱువర్తకులచేరెండుజతల వజ్రములకమ్మలఁదెప్పించి, యాదొమ్మరవాండ్రను రప్పించి తనదుకట్టెదుట నాడనుత్తరువిచ్చెను. ఆ దొమ్మరిదియుగడనెక్కి యాడుచుండఁగానాదృఢచిత్తుండు, "వహవా-సేబాసు" అనిడోలువాయించుచుండ, నాపృథ్వీశుండును సంతుష్టుండునుంబోలె నాదొమ్మరదాని గడనుండిదిగిరమ్మనిదానియెదుటఁ దానుదెప్పించిన రెండురవలకమ్మలనుబెట్టి వీనిధరించుమనిన నాగరితయత్యానందంబుతోఁదన చెవి

నున్న తాటాకుకమ్మలనుబారవైచి యాకమ్మలనుధ
రియించి తనవారింగూడిపోయెను. ఇంతలో నాదృ
ఢచిత్తుండు దొమ్మరదిసారవైచినకుడిచెవితాటాకు
కమ్మనుంబుచ్చుకొని యుద్యానవనంబునకుంబోయి,
యందు దానింజదివిచూచుకొని మిక్కిలి చింతా
క్రాంతుఁడై తనబుద్ధిలేమికై వగచి మున్నుదాను
బొందినభావంబునుదనమనంబునదృఢపఱచిసంతో
షానందంబునఁబొందుచుండఁగానచ్చటికినాచిరకీర్తి
మహారాజునుమేధానిధియనుమంత్రియువచ్చి యా
తనివెంటఁబెట్టుకొనిపోయి మిక్కిలి భక్తితాత్ప
ర్యంబులతోఁబూజింపుచు నాతనికి నొకమఠము
నుగట్టించి యనేకవిధంబుల శుశ్రూషలొనరించు
చుండిరి. కావుననీవేసందియంబును మనంబుననుం
చవలదు. ఈపరిపూర్ణమునకంటెన్ను వేరొండులే
దు, ఈబట్టబయలే సర్వంబునునిండి నిబిడీకృతంబై
యున్నయది. ఇదియే వేదాంతము. ఇదియేనీనిజస్వ
రూపము. ఇంతకంటెనునేమిలేదు. దీనినినమ్మకమఱి
వేఱుదానినమ్మిన జన్మశూన్యముగానేరదు. దీని నె
ఱింగినవాఁడు సంసారమున జిక్కువడియుండినట్లు
తోఁచియుఁదామరాకుపై జలబిందువులవలె సంసా
రంబులంజిక్కువడడు. నీవు నీస్వదేశంబునకుఁబో
యి మా తాపితలను సంతుష్టులంజేసి ధర్మపత్నివ
లన పుత్రీపుత్రులను బడసి ప్రజాపాలనంబుసేయు

చుండుము. అని ముద్గలమునీంద్రుండానతిచ్చిన విని యాశత్రుంజయుండు ప్రముదితస్వాంతుండై, సద్గురువర్యా, మీకటాక్షంబునం జేసి నేధన్యుండనైతి నాసంశయంబులెల్లఁదీఱెను. నిజస్వరూపమునుబొందితినని సాష్టాంగనమస్కారంబుగావించి, యాతని దీవనలను నుత్తర్వునుబడసి, నిజపురాభిముఖుండై వచ్చుచుండెనని చెప్పిన వినిపాండవాగ్రజుండు దేవస్థానమునీంద్రునకు నమస్కరించి, మునిరత్నమా, ఆశత్రుంజయమహారాజుయొక్క యావలివృత్తాంతంబు నెఱింగింపుఁడనిన నతండిట్లనియె.

గద్య॥ ఇది శ్రీమద్రమారమణచరణ సేవాముదితచారిత్రుండును సుధాకరవంశపయః పారావారరాకాసుధాకరుండును, ఆత్రేయగోత్రపవిత్ర ఆదివెలమకుల ప్రసూనుండును, సకల నిగమాగమవేద్యుండును, అచలుండునునగు పోకల-శేషాచలమునాయనివారి సుపుత్రుండునునగు పోకల-వేంకటనరసింహారావునాయనిచేరచియింపఁబడిన, బ్రహ్మజ్ఞానచంద్రోదయంబను శత్రుంజయమహారాజుచరిత్రమందలి, చతుర్థాధ్యాయము.

పంచమాధ్యాయము.

శ్రీమదద్వితీయ బ్రహ్మోపరోక్షస్వానుభూతుండగు, దేవస్థానమునీంద్రుఁడు పాండవాగ్రజునింగాంచి, ధర్మరాజా, అట్లుశత్రుంజయుండు ముద్గలమహాఋషివలన నంపఁబడి తనపురంబునకునువచ్చుచు, మధ్యేమార్గంబున దట్టంపుటడవులలోఁజొచ్చియందుసంభవించిన ఫలంబులభక్షించి, జలపానంబుసేయుచుఁ దన కనతిదూరంబునం గనుపించునుద్యానవనంబునకుంబోయి, యందు విచిత్రబింబసురలతా చంపకసుగంధతిలక మాకందాది నానావిధపాదపంబులునుగలిగి, తదంతరంగంబునఁదామరసకువలయ కల్హారాది పంకజమనోజ్ఞంబును, శశికాంతశిలానిర్మిత సోపానవ్రజంబును, వనమయూరమత్తకోకిలహంసశ్రేణి క్రౌంచపరివృతంబునునగు హ్రదంబునుగని, యందలితేటచల్లనినీరుద్రావి, యాసమీపంబుననుండు స్ఫటిక శిలామయంబగు మంటపంబునవలోకించి యచటికింబోయి యిందున్న చారువదనలఁగొందఱింగని, "యోయిందుముఖులారా, మీరెవరు? ఈదుర్గమప్రదేశంబుననుండుటకుంగారణంబేమి? నిజమెఱింగింపుఁ" డనిన, నాసుందరు, "లయ్యా, మేము నేపాళదేశపురాజపుత్రి చెలికత్తియలము. ఆరాజబింబానన యీ గనుపించు కొండగవియందు నొకవిచిత్రంబగు హ

ర్మ్యంబును నిర్మించుకొనియున్నయది. అయ్యా, నీ విచటికేలవచ్చితివి? మారాజపుత్రికిం గావలియున్న భూత మొకటి యీయరణ్యంబునకువచ్చు, మాగవాండ్రనెల్లరంబట్టి మ్రింగుచుండు. త్వరితంబుగనీవచ్చినదారిం జూచుకొనిపొమ్ము. లేకున్న ముప్పుగలుగు" ననిచెప్పిరి. అంతనారాజపుత్రుండు చిరునగవుతో వారింగని, "కాంతామణులారా, మీమాటలచేతనే భయపడు పిరికిబంటునుగాను. మీరునావిషయమై సంశయమునుబొందక, మీరాజపుత్రివృత్తాంతంబుసాంగంబుగానెఱింగింపుఁ"డనిన, నాబిసరుహాక్షులు, రాజపుత్రునింజూచి, "రాజేంద్రా, మారాజపుత్రి సుందరలావణ్యగుణ విశేషంబుల వర్ణించిచెప్పుటకు శేషాహికైనదరముగాదు. ఆలలనామణి రాజపుత్రులనేరిని వివాహముచేసికొనన నొల్లక, జననీజనకులమాటలనుల్లంఘించియుండుటచేత వారుచింతిల్లిదేవేంద్రునిం బ్రార్థించిరి. ఆపాకశాసనుండరుదెంచి, నన్నుం బ్రార్థించుటకు గతంబెమ్మేదియనియడిగి, మారాజపుత్రివృత్తాంతంబంతయునరసి, యామెమేడకుంబోయి, యామెను దనతొడలమీఁదం గూర్చుండఁబెట్టుకొనిముద్దిడి, "పుత్రికారత్నమా, నీవునావరప్రసాదంబునఁబుట్టియు, నాకపకీర్తిగలుగునటుల నీతల్లిదండ్రులమాటలవినకుండుట ధర్మమ్ముగాదు. ప్రస్తుతంబున నీకుందగిన

వరుండులేకుండుటనిశ్చయంబు. నీకునీజననీజనకుల నిర్బంధము లేకుండునట్లు లీనమిూప కొండగవి నొక్క-మేడనిర్మించెద. నీకురక్షణార్థై యొక్క-భూతంబునుగల్పించిగుహాయందుంచెద. ఏపురుషుండా భూతంబునుద్రుంచినీయంతఃపురంబునకువచ్చునో, యామహాత్మునింబరిణయంబగుము. అంతపర్యంత మునీసుకుమారతయు,యావనంబునుజెడకయుండు ను. నీవునీచెలికత్తియులతోడంగొండవెలుపలనిర్మిం పంబడునుద్యానవనంబునవిహరింపుచు, సంతోషం బుతోనుండు" మనిచెప్పి తనయాజ్ఞను మహారాజు నకునుదెలిపి, దివంబునకరిగెను. అదిమొదలుకొని మేమును, మహారాజపుత్రియైన హేమకాంతామణి యు, నిచటనున్నారము. మహారాజును రాణియుం దమపుత్రిక్షేమంబులనరయుటకై నెలకొకతూరివ చ్చువారు. ఈహేమకాంతామణినిమిత్తమై యనే కగంధర్వయక్షరాజసైన్యంబులును, పెక్కు-లగు రాక్షససైనిక నికాయంబులునుమడిసెను. కావున మీరాలస్యముచేయక యీచోటువిడిచి పొండు, లేకున్న ప్రాణాంతంబెసంభవించు" నని చెప్పినవిని యారాజపుత్రుండు తనమనంబున వీరరసంబుపెలుగ్రం జయ్యన నాకొండగండియందకుంజని, యం దొకబండపైఁబండుకొనియుండు గండుమిగిలినభూ తంబునుంగని,ధనుష్టంకారంబుగావించిన,నాభూత

చిత్రరథుండు నీకొక్క సందేశంబుఁ బంపెనని
యిట్లు చెప్పుచున్నాఁడు. రాజోత్తమా, నీవు భూతం
బును జంపి, హేమకాంతామణినిం గొనిపోఁదలంచి,
నీసాహసంబులఁ బ్రకటించి యాపెనుభూతంబును
గీటడంచితివి. నేను ననేకదినంబులనుండి యానే
పాళరాజ తనయను జేకొనఁ బ్రయత్నించియు నయ్యా
దియా భూతంబునం జేసి నమకూరదయ్యె, నీవు
మేటివిలుకాఁడవై యామదాంధభూతంబును జంపి
తివి. నీశౌర్యంబు పొగడఁదగినదే: అయిన నిప్పుడా
రాజపుత్రిని నాకిప్పించి, నీవిలువిద్యకుందగిన వసద
నమును గొనిపొమ్ము, లేకున్న యుద్ధమునకురమ్ము.''
అనిన, నాశత్రుంజయుండట్లే యుద్ధంబునకు వచ్చెద
నని చెప్పియంపెను. ఆగంధర్వనాయకుండగు చిత్ర
రథుని మిత్రుండగు చిత్రసేనుం డాశత్రుంజయుని
తోఁ దలపడి, వృత్రాసురేంద్రులకైవడిఁ బోరుచు,
ననేకదివ్యబాణంబుల నొండొరులఁ బ్రయోగింపు
చు, నిరతివారుణంబగు యుద్ధంబు సేయుచుండ, చి
త్రాంగదుండను గంధర్వుండు తనమిత్రునకు సహా
యుఁడై యాశత్రుంజయునిపై నాగ్నేయాస్త్రంబుఁ
బ్రయోగింపనది ప్రళయాగ్నియుంబోలె చిటపెట
శబ్దంబులతో మండుచు వచ్చుచున్నం జూచియారా
జసూనుఁడు దానిని వారుణాస్త్రంబునం జల్లార్చె.
వారిరువురిపై తీక్ష్ణనారాచంబులఁ బ్రయోగించినౌ,

ప్పించిన నాచిత్రసేనుండు నాగాస్త్రంబును, చిత్రాంగదుండు తిమిరాంబకంబును బ్రయోగింప, వానివలన భుజంగవ్రాతంబును, జీకట్లును గలిగిన, నాశత్రుంజయుండు వెనుదీయక, వెంటనే గారుడాస్త్రంబును, భాస్కరాశుగంబును బ్రయోగించి, యానాగతిమిరాస్త్రంబుల రూపుమాపి, వారిని రోషుకోరలవంటి బాణంబులచే నొప్పింప, నాచిత్రరథమిత్రులిరువురు, భయాకులితచిత్తులై పాఱినం గని, యారాజనందనుండు తక్కిన సైన్యంబులపైఁ బ్రేతాగ్ని నామకంబగు నస్త్రంబు నడరించిన, నది కల్పాంతాగ్ని కీలలచందంబున విజృంభించి యాసైన్యంబు దహించుచుండిన, సాహతశేషులు చిత్రరథుని పాలికిం బరుగిడినం గాంచి, యాగంధర్వరాజు దానిని సర్వతోముఖంబను నస్త్రంబున వారించి యతనిమీఁద రాక్షసాస్త్రంబుఁ బ్రయోగింప, నారాజపుత్రుండా నవీనాస్త్రంబు సంజనించిన రాక్షసానీకంబును జూచి యచ్చెరువడి, దానిపై నారసింహాస్త్రంబునుం బ్రయోగించి, యాచిత్రరథునిం బెక్కునారసంబుల నొప్పించిన, నాచిత్రరథుండు మిక్కిలి కోపించి, యాతనిపై నొకశక్తిం బ్రయోగించెను. ఆశత్రుంజయుండు దాని వికృతాకారంబునుం జూచి భయంపడక, తనకుఁ బాకశాసనుండొసంగిన, సర్వశక్తినాశకంబను నస్త్రంబునుం బ్రయోగించి, యాశక్తిని

రూపడంచి, యాచిత్రరథునినుదుట నొక్కటియు, నురంబున రెండును వాఁడికోలలంజొనిపి, తక్కినసైన్యంబును సమ్మోహనాస్త్రంబునమూర్ఛితులంజేసి, సింహనాదంబుచేసిన, నాచిత్రరథుండు, వానిసాహసపరాక్రమంబులను, దివ్యాస్త్రప్రయోగనిపుణత్వంబును మెచ్చుకొనుచు, ధైర్యంబుదూలి, తన సైన్యంబులతోఁడఁ బరాఙ్ముఖుండయ్యె.

అంతనాశత్రుంజయుండు గంధర్వులు పరాజితులైరనిసంతసించి యాగ్రామంబునకుంజని యందలి కొలనులోదిగి స్నానంబాచరించి, తియ్యనిఫలంబులందిని, నీరుద్రావి యాయాసంబుదీర్చుకొనుటకై యొక్కతమాలవృక్షంబుక్రిందఁగూర్చుండెను. ఇంతలోనాయుద్యానవనమంటపంబుననుండినస్త్రీలలోఁ గొందఱు ముందుగా హేమకాంతామణి పాలికింజని, యాసుందరీమణితో సర్వవృత్తాంతంబు నెఱిఁగింప, నానేపాళరాజతనయ యిన్నిదినంబులకుతన నోముఫలించెనని సంతసించి, తానుపన్నిటజలకమాడి దివ్యవస్త్రాభరణభూషితురాలై, యాతనిరాకం బ్రతీక్షించుచుండెను. ఇటశత్రుంజయుండు తాను నుచెట్టుక్రిందనుండిలేచి, యాకొండగవినింజొచ్చి పోవుచు, నందలిమేడనవలోకించి దానిరమణీయమునకు నచ్చెరువందుచుంబోయి, యొకపటికమంటపంబునంజొచ్చి, యదిమహామయంబులగు నాలుగు

స్తంభంబులచేతను, శృంగారవతులగు నలుగురు సుందరులచేతనువెలుంగుచు, నామధ్యభాగంబున, పీతవర్ణంబై, షట్పుతగోమేధికమణిమయంబై ప్రకాశించుపీటంబును గలిగియుండుటనుగని, యత్యానందంబునుంబొంది, యచ్చటిలలనామణులనవలోకించి, కాంతలారా, మీహేమకాంతామణియుందులేదాయనియడిగిన, నాతామరసాక్షు లిచ్చటలేదనిరి. అంతనారాజేంద్రుఁడామంటపంబునుగడచి, రెండవమంటపంబునకుంజని, యది యారుకంబములచేతను, నార్గురుసుందరీమణులచేతను నొప్పుచు నామధ్యభాగంబున శ్వేతవర్ణంబై, షట్సహస్ర హీరమణిఖచితంబైన యున్నతాసనంబుచే బ్రకాశించుటంగని, దానిశృంగారంబునుమదిమెచ్చుచు, నచ్చటిచేడియలంగని, యలివేణులారా, మీదేవి యిందులేదాయనియడిగిన, నాబిసరుహపత్రనేత్రలులేదనిరి. ఆరాజేంద్రుఁ డామంటపంబునుగడచి, మూడవమంటపంబునకుంజని, యది దశస్తంభసిద్ధితంబును బదుగురునారీమణులచేశోభితంబునునగుచు, నామధ్యభాగంబున, రక్తవర్ణంబై, షట్సహస్ర పద్మరాగమణి ప్రభాభాసితంబైయుండు నొక్క పీఠంబునుగని, యచ్చోనుండు యువతీమణులంగాంచి, ఓయిందుబింబాననలారా, ఇందుమీరాజపుత్రియున్నదాయనియడిగిన, నాకువలయనే

త్రలు, రాజోత్తమా, మా దేవిగారిందు లేదని నుడి
విరి. ఆశత్రుంజయుండా మంటపంబును దాటి, నాల
వ మండపంబునకుం జని, యది ద్వాదశ స్తంభంబుల
చేతను, బన్నిద్దరు కన్నియల చేతను గ్రాలుచు, నామ
ధ్యభాగంబున, నీలవర్ణంబై షట్సహస్రంబులగు
నీలంపుమణుల చే సురుచిరంబగు నొకగద్దియం గని
దానిమనోజ్ఞంబున కానందించుచు, నందున్న వారి
జాతులం గని, మందయానలారా, మీ దేవియిం
దున్న దాయని యడుగ, నాపల్లవపాణులు, రాజవ
ర్యా, మా రాజసుతయిందు లేదని చెప్పిరి. అంతనా
రాజసూనుం డా మండపంబును మీరి, యైదవ మంట
పంబునుం జేరి, యది పదియారు కంబముల చేతను,
షోడశ కాంతల చేతను బ్రకాశింపుచు, నామధ్యభా
గంబున, ధూమ్రవర్ణంబై యేకసహస్ర వైడూర్య
మణివిలసితంబై యుండు నొక్క యాసనంబునుం గని
దాని వర్ణసౌష్టవంబునకచ్చెరువంది, యుందలి సుందర
దనలం గని, యో కోమలులారా, మీ హేమకాంతా
మణి యిందున్న దాయని యడిగిన, నాశుకవాణులు,
మందలేశా, యా యండజయాన యిందు లేదని పలి
కిరి. ఆరాజేంద్రుండా చోటును విడిచి, యారవ మం
టపంబునకుం బోయి, యది స్తంభద్వయంబు చేతను,
నిరువురు సుందర లావణ్యయువతుల చేతను వెలుఁ
గుచు, నామధ్యభాగంబున బంచరంగులుగలిగి,

యనేకసహస్రనవరత్న సంఘటితంబై యుండు నొక్కపీఠంబునుంగని దానిసౌందర్యంబును శ్లాఘింపుచునందలి చారువదనలంగని, యోభామలారా, యీరాజపుత్రి యెందున్నదనియడిగిన, నాచంద్రముఖులు, రాజపురందరా, మాదేవి దీనికావలిమంటపంబునన్నదని చెప్పియొకసన్నత్రోవనుంజూపించిన, నారాజేంద్రుండా మార్గంబుననేపోయి, యచ్చటగొప్పవెలుఁగునునావెలుఁగునంగన్పట్టుషేయికాళ్లమంటపంబునుంజూచి, యందు సర్వాలంకారభూషితయుఁ, జంద్రచ్ఛందమాలాలంకృతయుఁ, బీతాభదుకూలవస్త్రయునై సహస్ర సుందరీమణులచేఁబరివేష్టింపంబడి శుద్ధస్ఫటిక సింహాసనాధిష్ఠితయైయుండు హేమకాంతామణింజూచి, యాకనకాంగిసుందరంబున కచ్చెరువంది, మూర్ఛాపరవశుండైనంగని, యారాజపుత్రితద్దయు సంభ్రమంబునదనగద్దియనుండిడిగి, యాశత్రుంజయుని సమీపంబునకువచ్చి, గొజ్జఁగినీటనాతని మూర్ఛనుందెలిపి, లోపలికి వెంటఁబెట్టుకొనిపోయి, తనపీఠంబుపైఁగూర్చుండనియమించి, యిరువురుచెలికత్తియలను సురటీలువీవ, నొక్కకంజనయననువింజామరంబువేయనియమించి, తానునొకగద్దియపైఁగూర్చుండి, యాతనివృత్తాంతంబంతయువినంగోరిన, నతండిట్లనియె.

ఓసుకుమారగాత్రీ, నేను గర్ణాటకదేశంబును

నేలు సత్యజిత్తనురాజేంద్రునిపుత్రుండను. శత్రుం జయుండను పేరుగలవాఁడను. ముద్గలమహాఋషికి శిష్యుండను. దేవేంద్రునిచే, ననేకదివ్యాస్త్రంబులఁ గొనినవాఁడను. నాదేశంబునకుంబోవుచు నిటకు వచ్చితి. నీవీయరణ్యంబున నిట్లుండుటకుఁ గారణం బేమియెఱిఁగింపుమనిన, నారాజపుత్రి తనవృత్తాం తమంతయునుదెలిపి, సంతోషవార్తలాడుచుండ, నంతరిక్షంబుననుండి కనకమణిమయంబగుపుష్పకం బువచ్చుటంగని, చెలికత్తెలందఱుదేవేంద్రుండువ చ్చుచున్నాఁడనితమదేవికిని వేదించిమఱుఁగుపడిరి. అంత నాశత్రుంజయుండును, హేమకాంతామణి యునులేచి, యాపాకశాసనునెదుర్కొని, యిరువు రునతనికిదండప్రణామంబులుగావింప, నాసహస్రా క్షుండు వారినిదీవించి, పుత్రికారత్నమా, అతుల పరాక్రమసంపన్నుండును, మిక్కిలి జ్ఞానవంతుండు నునగు, నీశత్రుంజయమహారాజునుబెండ్లియాడు మనిచెప్పి యంతర్థానుండాయెను. అంతనాయిరు వురునేకాంతంబున సల్లాపవార్తలాడుచు, నాశ త్రుంజయుండు, యోచంద్రబింబాననా, నీసౌంద ర్యంబునుంజూడఁజూడఁ నేఁజిన్ననాఁడు నారాయణ శర్మయను విద్యాగురునిచేనేర్చిన ఛందోవృత్తంబు లుతలంపునకు వచ్చుచున్నవనిననావనజగంధి,రాజ పురందరా, నాకును ఛందోవతంబులకును నేమి

సంబంధమనిన నతండిట్లనియె. ఓమదనదంతీ, నీకు రులం జూచిన, మేఘవిలసిత జలధరమాలావృత్తంబులు స్ఫురింపెడిని. నీముఖపద్మముం గనిన, శశివదనా తామరసవృత్తంబులు తలంపునకు వచ్చుచున్నవి. నీనేత్రద్వయముం గనిన, నారాచోత్పల మాలలుదోఁచెడిని. నీయోష్ఠంబుఁ గనిన బింబబంధురంబులు జ్ఞప్తికిందగులుచున్నయవి. నీకంఠంబుం గనిన మత్తకోకిలాంబుజవృత్తంబులు మనంబుననాటుచున్నయవి. నీయురోజంబుల వీక్షించిన వనమంజరీ ధరణీధరవృత్తంబులు స్ఫురణకువచ్చుచున్నయవి. నీమధ్యభాగంబునుం జూడ, సింహరేఖాతనుమధ్యావృత్తంబులు జ్ఞాపకంబునకువచ్చుచున్నయవి. నీపిఱుందులంగనిన, పృథ్వీ వసుమతీవృత్తంబులు దోఁచుచున్నయవి. నీపదంబులం జూడ, సురలతాసుకాంతివృత్తంబులు మదింబొడముచున్నయవి. నీచారుహస్తంబులం జూడఁ బ్రభాకలితాంబూరుహంబులు నాచిత్తంబునకుందగులుచున్నయవి. నీమేనిసౌష్టవంబుం గనిన, విద్యున్మాలాలసగతి వృత్తంబులునా మనంబున స్ఫురించుచున్నయవి. నీనగుమోముచంద్రికాకౌముదీ వృత్తంబులఁ దోఁపించుచున్నయది. నీమందయానంబు మత్తేభవిక్రీడితగజవిలసితంబులం బదేపదే జ్ఞాపకంబునకుఁ దెచ్చుచున్నవి. కావున వృత్తంబులచందంబులు నీయందుబొందుపడియున్న

ననిన, నాచంపకనాసిక, మిక్కిలిముదంబంది, యా
నిం బెక్కువిధంబులఁగీర్తించెను. అట్టియెడ దిశా
రుండు, శత్రుంజయమహారాజు సుర్వాసురుల కజే
యంబగు భూతంబునుజంపి, గంధర్వులనోడించి
ర్తివహించెననువార్త, నాగలోకవాసులకుంజెప్ప
యెనోయన, నపరాంబుధింగ్రుంకెను. అత్తఱిని
మయంబనులలనామణి, జారిణివిధంబున నల్లచీర
ట్టెనోయన, నెల్లెడలఁజీకట్లుగలిగె. మఱియుశత్రుం
యహేమకాంతామణుల సంయోగంబునకుము
ంబంది, యమరకాంతలుచల్లినలాజలన, నచ్చట
చ్చట నక్షత్రంబులుపొడసూపె. అంతకైరవంబులు
కసింప, జార చోరులుభయంబంద, సముద్రుఁడు
ంతసిల్లఁతూర్పుదిక్కునచందురుండుదయింప, నెల్ల
మొడలవెన్నెలలుపిండియారఁబోసినట్లు కాయఁదొ
ంగెను. అట్టియెడఁగొందఱు చెలులువచ్చి భోజ
ముసిద్ధమైనదనిచెప్పి, యాయిరువురం దోడ్కొని
యి వారికి మజ్జనభోజనంబులన్నొనరింపంజేసి,
వ్యవస్త్రాభరణంబులఁదొడఁగనిచ్చి వారి నేకాంత
హాంబునకుంబంపిరి. అంత నాయిరువురు, నవ
నమణిదీపికా భాసురంబును, చిత్రచిత్ర విరాజితం
బును, సుగంధాగరుపరిమళద్రవ్య సంకలితంబును
గుదివ్యభవనంబుసొచ్చి యామధ్యభాగంబున,దివ్య
పభాభాసురంబై వెలుఁగు నవరంజితకోళ్లుగలిగిన ప

ర్యంకంబునంబరుండి సుఖభోగంబులఁ దేలుచుండిరి.

అంతనీవృత్తాంతంబంతయు నేపాళదేశపుప్రభువగు చంద్రశేఖరమహారాజువిని, యత్యంతసంతోషంబునఁ దనభార్యయగు శశిప్రభకు సావర్తమానమెఱిఁగించి, కొంతసైన్యంబుతోడ నాబిలంబుచెంతకుంబోయి, యందుఁజచ్చిపడియున్న భూతంబునుంజూచి, భయాశ్చర్యములుగలవారై, రాజును, రాణియును, మంత్రియును బిలంబులోనికిఁ జొచ్చిరి. అంతనాశత్రుంజయుండును, హేమకాంతామణియును, వారికినెదురుగాఁబోయి, దోడ్కొనివచ్చి యుచితాసనంబులఁ గూర్చుండఁబెట్టిరి. ఆ రాజతనయయుఁ దనతల్లిదండ్రులకు నాశత్రుంజయమహారాజు వృత్తాంతంబంతయు నెఱింగింప, నాచంద్రశేఖరుండు శత్రుంజయునినాలింగనము చేసికొని పెక్కువిధంబులఁగీర్తించి, యందున్న వస్త్రాభరణంబులను వివిధరత్న సువర్ణవస్తువులను నెత్తించుకొని యల్లునినొక నుత్తమాశ్వంబుపై నెక్కించి, తనపుత్రికారత్నంబును, ముత్యాలకుచ్చుల పల్లకిలోనం గూర్చుండఁబెట్టి, యందఱునుప్రయాణమై నేపాళదేశంబునుం జేరిరి. తదనంతరమా దేశపురాజుపురోహితామాత్యప్రముఖులరావించిశుభముహూర్తంబునిశ్చయించి, పురిసలంకరింపం జేసి, మంగళవాదంబుల బోరుకొల్పించి యాశుభముహూర్తం

ిన దనపుత్రికి నిశత్రుంజయమహారాజునకునువివా
హమహోత్సవంబుగావించెను. ఇట్లాశత్రుంజయుం
డు మామగారియింట మూడుమాసంబులు వివిధ
సుఖానందములనుభవించుచుండి, పిమ్మటఁ దనజననీ
జనకులంజూడఁగోరి, మామగారికిం దెలియపఱచిన,
రాజేంద్రుఁడు తనపుత్రినింబాయని దొడ్డమో
హంబునఁ జింతాకులచిత్తుండై, యెట్టకేలకుఁ దన
పుత్రిని న త్తగారియింటికిఁ బంపఁదలంచి చతురంగ
బలంబులను, దాసదాసీజనంబులను, బల్లకీలను, నవ
రత్నఖచితంబులగు వివిధవస్తువులనునిచ్చి యల్లుని
పంచకల్యాణియనుతురగంబుమీఁదను, పుత్రినిము
త్యాలకుచ్చుల పసిడిపల్లకిలోను గూర్చుండఁబెట్టి
వారికిసాహాయ్యంబుగఁ దనదు సామంతులలో నిరు
వురంబంపెను. ఆశత్రుంజయుండు సెలవుపొంది
పోవుచుఁ గొన్నిదినంబులకు తనపురప్రాంతంబున
జేరి, జననీజనకులకుతనరాక నెఱింగించెను. ఆసత్య
కన్యహారాజును నతనిపత్నియును, ప్రముదితస్వాం
తులై పోయి తమపుత్రునికోడలిని మంగళవాద్యం
బులును, భూసురాశీర్వాదనాదంబులును జెలఁగఁ బు
ణ్యాంగనలు మంగళంబులుపాడ, రాజమార్గంబునం
గొనివచ్చుచుండఁ, బౌరవధూజనంబు లిరువైపుల
మేడలపైఁ జేరి, పలువెఱంగులముచ్చటించుచున్నా
... శత్రుంజయుండు

మంగళనాదంబులతోడనగరి మొగసాలఁ జేరనరిగి యందు భార్యాసమేతుండై రథంబుదిగి, తనజననీ జనకులకు నమస్కరించిన, వారాయిరువురనుదీవించి, భూసంచారంబుఁ జేసి వచ్చినవర్తమానంబును, గోడలివృత్తాంతమంతయునడిగి తెలిసికొని, యాముద్గలమహామునింగొనియాడి, వారినంతఃపురంబునకుంబోవంబనిచెను. అనంతరమాసత్యజిన్మహారాజు తనపుత్రునకుఁబట్టాభిషేక మహోత్సవంబుఁగావింపందలంచి, శుభముహూర్తంబునిశ్చయించి, భరద్వాజముద్గలమహామునులరావించి, వారినినర్ఘ్యపాద్యాదివిధులంబూజించి, తనదుద్యమంబువారికింజెప్పిన, వారుమిక్కిలి యానందంబునుబొంది, యాశత్రుంజయమహారాజునకుఁబట్టాభిషేక మహోత్సవంబునుగావించిరి.

ఆశత్రుంజయమహారాజు ధర్మయుక్తంబుగ రాజ్యమునుబాలించుచుఁ గొన్నిదినంబులకు సకలరాజన్యుల జయింపవలయుననుకోరికగలవాఁడై యమితసైన్యసన్నాహంబుగావించి, తల్లిదండ్రులయనుజ్ఞనుంబడసి, తనయత్తగురుండగు వీరవర్మనివెంటఁగొని, మిత్రసామంతులతోడ ప్రయాణమైపోవుచుండ నావీరవర్మండు శత్రుంజయునింజూచినాయనా, మనము సకలరాజన్యుల జయించుటకంటెను, వీరందఱిచేఁ గప్పంబులఁగొనుట, కోసలదేశాధీశుం

డగు చక్రవర్తినిజయించిన మనకు సుకరంబుగనుం
డుననిన, నాశత్రుంజయుండునుసమ్మతించి, యయో
ధ్యాపురోన్ముఖుండై పోవుచు, తనరాకయుఁదత్కా
రణంబును వేగులవాండ్రచే నాచక్రవర్తి కెఱిఁగింప,
నాకోసలేంద్రుండునుయుద్ధసన్నద్ధంబుగావించుచుం
డెను. అట్టియెడ చిత్రసేనుండను గంధర్వుండుతన
నెయ్యుండగు భూలోకచక్రవర్తినింజూడవచ్చి, య
తనిసంగరప్రయత్నంబునుంగని, "మిత్రమా, నీవెవ
రిపైదాడికిసమకట్టెద" వనియడిగిన, నారాజరాజు,
"కర్ణాటదేశపురాజపుత్రుండగు శత్రుంజయుండు
యుద్ధంబునకువచ్చుచున్నాఁడనిన, నాచిత్రసేనుండి
ట్లనియె. "చెలికాఁడా, యాశత్రుంజయుండుసామా
న్యుండుగాఁడు. అతఁడు సుత్రామప్రసాదంబుననే
కదివ్యాస్త్రంబులంబడసిన మహనీయుండు. మఱి
యునాతండు దివిజులకజేయంబగు పెనుభూతంబు
నుంజంపి, నేపాళరాజసుతయగు హేమకాంతామ
ణినింబెండ్లియాడెను. నామిత్రుండునుగంధర్వరాజు
నునగు చిత్రరథుండాతనితోఁబోరాడిపరాభవంబు
నొందె. అనినవిని యాకోసలాధీశుండద్భుతచిత్తుం
డై, తనకునుసంతానములేకుండుటచేత, నాశత్రుం
జయునకే తనరాజ్యంబునియ్యఁదలంచి, యాతనికె
దురేగితోడ్కొనివచ్చి యాతని పరివారంబునకు
విడుదులనియమించి యెల్లరాజులరావించి, వారి

కంచటికి శత్రుంజయమహారాజుధైర్యసాహసపరాక్రమంబుల నెఱుంగఁజెప్పి, కర్ణాటదేశాధీశునకు, హేమకాంతామణితోడ నందఱువచ్చునటుల శుభరేఖలనంపి, పురిశృంగారంబునుగావించుచుండెను. ఇంతలో నాసత్యజిన్మహారాజును, నాతనిభార్యయుఁ గోడలునువచ్చినవారినిసమర్యాదంబుగాగౌరవించి యొక్క శుభముహూర్తంబున మంగళవాద్యంబులను బోరుకొల్పించి భూసురశ్రేష్ఠులనురావించి యాశత్రుంజయ మహారాజునకు సామ్రాజ్యపట్టాభిషేక మహోత్సవంబుఁగావించెను. అంత నచ్చటిరాజులందఱు నతనికిదండప్రణామంబులాచరించి వారివారి దేశంబులకుంబోయిరి.

ఆశత్రుంజయమహారాజు కోసలదేశమునుబాలించుచుఁదనయుస్త్రీగురుండగు వీరవర్ముఁడుపుత్రియుండగుటంజేసి కర్ణాటకదేశంబుఁ బరిపాలింపంబంపి, తనవిద్యాగురుండగు నారాయణశర్మకుననేకాగ్రహారంబులనొసంగి, బంధుమిత్రులపాలిటికల్పవృక్షంబై ధర్మయుక్తంబుగ బహుదినంబులురాజ్యమునుబాలించి, తుదకు నిర్వాణపదంబగుమోక్షంబునుబొందెనని చెప్పిన, విని యాధర్మనందనుండు దేవస్థానమునీంద్రుని పాదంబులకెఱగి, మహాత్మా, మిక్కిలిపావనంబైన కథఁజెప్పితిరి. మిగులధన్యుండనైతిని. మీచే, రాజయోగపద్ధతులఁజక్కఁగానె

ఱుఁగుటచేత, నడవులకుంబోవలయునను భ్రాంతిని విడిచితినని యాతనింబెక్కువిధంబులఁ గీర్తించిన, నామునివరుండు, ధర్మతనయా, యీశత్రుంజయ మహారాజుచరిత్రమును జదువువారును, వ్రాయువారును, వినువారునుబుణ్యాలోకసుఖంబులనుభవింతురనుటకుసందియంబు లేదు. గురుముఖంబున బ్రహ్మజ్ఞాన చంద్రోదయంబునుంగనిన మహనీయులు నిర్వాణసుఖానుభవులగుదురని చెప్పి దీవించి, సెలవుపొంది తనయాశ్రమంబునకుంబోయెను.

గద్య॥ ఇది శ్రీమద్రమారమణచరణ సేవాముదితచారిత్రుండును, సుధాకరవంశపయఃపారావారరాకాసుధాకరుండును, ఆత్రేయగోత్రపవిత్ర ఆదివెలమకుల ప్రసూనుండును, సకలనిగమాగమవేద్యుండును, అచలపరిపూర్ణుండునునగు పోకల-శేషాచలమునాయనివారి సుపుత్రుండునునగు, పోకల-వేంకటనరసింహారావునాయనిచే రచియింపఁబడిన, బ్రహ్మజ్ఞానచంద్రోదయంబను శత్రుంజయమహారాజ చరిత్రంబు సర్వంబును, పంచమాశ్వాసము.

సంపూర్ణము.

10876